APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం 2 లో..


**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్


ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 14- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 20 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## జిఎస్టీ సంస్కరణలతో తగ్గనున్న ధరలు



- క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట
- కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
- 22 తరవాత సిమెంట్, నిర్మాణ సామగ్రి ధరలు తగ్గుదల
- భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందన్న మోడీ



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైకలను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలు తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8 శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె

మిగతా 2వ పేజీలో..

## సామాన్యుల సొంతింటి కలలకు ప్రభుత్వాలే పునాదులు



- సుప్రీంకోర్టు ధర్మాసనం సూచన
- ప్రత్యేక నిధి ఏర్పాటుకు సలహా
- రియల్ డెవలపర్లు మోసాలపై దృష్టి సారించాలని హితవు
- ఆర్థిక వనరుల సమకూర్చే బాధ్యత తీసుకోవాలన్న కోర్టు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం



ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా

మిగతా 2వ పేజీలో..



### పాడుబడ్డ స్కూల్‌లో డ్రగ్స్ తయారీ

- దాడిచేసిన్న ఈగిల్ టీమ్
- రూ.కోటి విలువైన 7 కిలోల అల్పాజోలం, అల్పాజోలం తయారీ యంత్రాలు, ముడి సరుకు స్వాధీనం
- నలుగురు సభ్యుల ముఠా అరెస్ట్

2 లో..



### యూరియా బాధలు పట్టించుకోని రేవంత్ సర్కార్

మండిపడ్డ మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి

2 లో..



2 లో..

### రాహుల్ ఎందుకు మాట్లాడాలి

- కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ కౌంటర్
- కేటీఆర్‌కు జైలు తప్పదని జోస్యం

## కృష్ణా జలాల్లో మన వాటా మనకు రావాల్సిందే

- తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే
- కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
- న్యాయనిపుణులు, అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్- నీలగిరివార్త :**

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు

మిగతా 2వ పేజీలో..

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- 2లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్
- అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట- నీలగిరివార్త :**

గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్‌వన్‌లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా

మిగతా 2వ పేజీలో..

## అబ్కారీ శాఖకు ఆయుధాలు!

- ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి
- అవసరమైతే వారికి ఆయుధాలు కూడా ఇస్తాం
- అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి



**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీఎఫ్ టీమ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి సూచించారు. ఎక్సైజ్‌శాఖ పట్టుకున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను పట్టు-కున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితో

మిగతా 2వ పేజీలో..



### కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

- కుంటలో పడి తల్లీ ముగ్గురు పిల్లల దుర్మరణం
- వాంకిడి మండలం డాబా గ్రామంలో ఘటన
- ముందుగా నీటికోసం కుంటలోకి దిగిన పిల్లలు
- వారిని రక్షించే క్రమంలో నీటమునిగిన తల్లీ

**కొమురంభీం-నీలగిరివార్త :**

వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటిగుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35), మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరీ(9), అదే శశిక(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న

మిగతా 2వ పేజీలో..




### యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్

- బిజెపి అధ్యక్షుడు రామ్ డిమాండ్
- నిరుద్యోగులు నిరశనకు దిగక ముందే నోటిఫికేషన్లపై స్పష్టత ఇవ్వాలి
- గ్రూపు - 1, గ్రూపు - 2 పరీక్షలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, పకడ్బందీగా నిర్వహించాలి
- జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి

2 లో..

## దోపిడీ దొంగలు దొరికిండ్లు

- కారు దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు
- ఏడుగురు నిందితుల అరెస్ట్
- కారు డ్రైవర్ మధు సూత్రధారిగా గుర్తింపు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారి దోపిడీని పోలీసులు ఛేదించారు. కారులో వెళుతున్న వ్యాపారిని అడ్డగించి దోచుకున్న కేసులో పోలీసులు వెంటనే దుండుగులను పట్టుకోగలిగారు. దాడికి పాల్పడిన ఘటనలో పోలీసులు ఏడుగురిని

మిగతా 2వ పేజీలో..

## మావోయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

- ధృవీకరించిన తెలంగాణ డిజిపి జితేందర్
- సుజాతక్కపై 106 కేసులు
- రూ.కోటి రివార్డు
- రూ.25లక్షలు అందించనున్న తెలంగాణ ప్రభుత్వం



2 లో..

## రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి

- కొత్త తరహా నేరాలను సాంకేతికతతో అరికట్టండి
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు
- జిల్లాల ఎసపీలతో సిఎం చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త :**

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.. ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు.లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశర చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు

మిగతా 2వ పేజీలో..

# సుజాతక్క లొంగుబాటు

**ధృవీకరించిన డిజిపి జితేందర్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు- మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ- సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

# యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్

**బిజెపి అధ్యక్షుడు రామ్ డిమాండ్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** యుపిఎస్‌సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాదిపరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అష్ఫల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పాడుబడ్డ పాఠశాలలో మత్తు పదార్థాల తయారీ

**దాడిచేసి పట్టుకున్న ఈగిల్ టీమ్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేం దుకు ప్రత్యేకంగా ఏర్పాటు- చేసిన ఈగల్ టీమ్ మరో భారీ మత్తు పదార్థాల రాకెట్ గుట్టురట్టు చేసింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై దాడి చేసింది. పాత పాఠశాల భవనంలో ఆల్ప్రాజోలం అనే మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్న ముఠాను ఈగల్ టీమ్ పట్టుకుంది. మత్తు మందు తరలిస్తుండగా.. నలుగురు సభ్యులతో కూడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పాఠశాల నుంచే వీరంతా దందా కొనసాగిస్తు న్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో రూ.కోటి విలువైన 7 కిలోల అల్ప్రాజోలం, అల్ప్రాజోలం తయారు చేసే యంత్రాలు, ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు- రూ.20 లక్షల నగదు, కల్లులో కలిపే పౌడర్‌ని కూడా సీజ్ చేశారు.

# సామాన్యుల సొంతింటి కలలకు ప్రభుత్వాలే పునాదులు

**మొదటిపేజీ తరువాయి..**

మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌన ప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది.

# దోపిడీ దొంగలు దొరికిండ్లు

**మొదటిపేజీ తరువాయి..**

అరెస్టు చేశారు. జడ్చర్లలో శుక్రవా రం అర్ధరాత్రి నిందితులను పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి డ్రైవర్ మధు అని గుర్తించారు. వికారాబాద్ వెళ్లి నగదు తీసుకొస్తున్న విషయాన్ని మధు తన గ్యాంగ్‌కు చెప్పాడు. అనంతరం మధు, సాయిబాబాపై దాడి చేసి నట్లు నటించి దుండగులు నగదు బ్యాగుతో పరారయ్యారని పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ వికారాబాద్‌లో తనకు రావాల్సిన రూ.40 లక్షల కోసం డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం పం పారు.వారిద్దరూ డబ్బుతీసుకొని కారులో తిరుగు ప్రయా ణమయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే ఓ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఆ తర్వాత నిందితులు.. తుపా కీ, కత్తితో బెదిరించి డబ్బులు దోచుకెళ్లారు. అయితే కొద్దిదూరం వెళ్లాక నిందితుల కారు బోల్తాపడటంతో రూ.8.5 లక్షలు వదిలేసి మిగిలిన డబ్బుతో పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి పట్టుకున్నారు.

# దేశానికి మణిహారం మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు



**ఇంఫాల్ :** మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంఫాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-దని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి.

# దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

- యువత ఇందులో భాగస్వామ్యం కావాలి
- మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**గ్యాంగ్‌టక్ :** దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసం గించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్ వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రం గంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువతభాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైల్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని కొనియాడారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

**కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పిసిసి చీఫ్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్‌కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే..బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదన్నారు. ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, కెటిఆర్, నరేంద్ర మోడిని కలిశారని తెలియజేశారు. వాళ్లు బిజెపిలో చేరినట్లు తాము కూడా నోటీసులు పంపిస్తామని, సిఎంగా రేవంత్ రెడ్డిని అందరూ కలుస్తారని మహేష్ పేర్కొన్నారు. ఫిరాయింపులపై రాహుల్ స్పందించాలని కెటిఆర్ అంటున్నారని చెప్పారు. రాహుల్‌పై మాట్లాడే అర్హత కెటిఆర్‌కు ఉందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ తప్పించుకోవడానికే.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిఆర్ఎస్ దూరంగా ఉందని స్పష్టం చేశారు.

# మనకు రావాల్సిందే

**మొదటిపేజీ తరువాయి..**

పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు.

# అబ్కారీ శాఖకు ఆయుధాలు!

**మొదటిపేజీ తరువాయి..**

పాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. హైదరాబాద్‌లోని అబ్కారీ భవన్లో రాష్ట్ర అబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు.

# నేరాలను ఉపేక్షించకండి

**మొదటిపేజీ తరువాయి..**

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలమని సీఎం అన్నారు. అన్ని కోణాల్లో ఆలోచించిమీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను.బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం,నక్సలిజం, రౌడీయిజం,మత ఘర్షణలు వంటివాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయన్నారు.

# యూరియా బాధలు పట్టించుకోని రేవంత్ సర్కార్

**మండిపడ్డ మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి**



**నిజామాబాద్- నీలగిరివార్త :** రైతులు యూరియా కోసం విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరి పొట్ట దశలో ఉంది. వారం రోజుల్లో యూరియా రాకపోతే రైతుల దిగుబడి తీవ్రంగా పడిపోతుంది. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ముంచుతున్నారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి మాటలు బుడ్డర్ ఖాన్ మాటల్లా ఉన్నాయి. అబద్ధపు హామీలే తప్ప రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదు. కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్న ఆలోచన తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన విమర్శలు చేశారు. రెండు లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసి రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా పూడ్చలేదు. నాలుగు లక్షల కోట్లతో ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టావా? ఒక బ్రిడ్జ్ అయినా కట్టావా? అని ప్రశ్నించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేకుంటే రైతులతో పాటు మహిళలను తీసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. 'కబర్దార్... ఇక మౌనంగా ఉండం' అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# జిఎస్టీ సంస్కరణలతో తగ్గనున్న ధరలు

**మొదటిపేజీ తరువాయి..**

వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పుర్ చేరుకుంటారు.

# సిట్టింగ్ జడ్జితో విచారణ

**మొదటిపేజీ తరువాయి..**

మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ- ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు.

# కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

**మొదటిపేజీ తరువాయి..**

పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం
14.09.2025


# ముల్కనూర్ లో నీటి మోటార్ల చోరీ

**భీమదేవర పల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 13,)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని కొత్త శివాలయం ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో మూడు ఇండ్లలో నీటి మోటార్లను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు
గుడికందుల సంపత్, ఓదెల రమేష్, మూటిక బిక్షపతి ఇండ్లలోని నల్లాల కుండీలోని కరెంటు మోటార్లను దొంగిలించారు వీటి విలువ సుమారు 30 వేల రూపాయల వరకు ఉంటుందని వారు తెలిపారు ఎన్నడూ లేనిది ఇళ్లలోకి చొరబడి మోటార్లు ఎత్తుకెళ్లడం ఇదే మొదటిసారి అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు వెంటనే విచారణ జరిపి దోషులను పట్టుకొని శిక్షించాలని వారు పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు



# మాణిక్యపూర్ గ్రామంలో ఆరోగ్య శిబిరం

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 13)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామంలో శనివారం రోజున గ్రామ ప్రజలకు ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. జ్వరాలతో బాధపడుతున్న వారికి మలేరియా, డెంగీ పరీక్షలు చేసి తగిన మందులు అందించారు. ఈ యొక్కశిబిరంలో వైద్యులు ప్రజలకు పలు సూచనలు తెలియజేస్తూ పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని, ఎల్లప్పుడూ శుభ్రమైన నీరు తాగాలని, ఇంట్లో వండిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.
డెంగీ దోమ కాటుతో వచ్చే వ్యాధులు ప్రమాదకరమని, కాబట్టి దోమ కాటు లేకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యులు వివరించారు. ఈ శిబిరంలో డాక్టర్ రహమాన్, డాక్టర్ రుబీనా, సూపర్వైజర్ మోహన్, %ూచీవీ% రఫత్, ఆశా కార్మికులు లక్ష్మి, భాగ్య పాల్గొన్నారు.



# శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో లేక పూర్తి సిఐ కి సన్మానం

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి) సెప్టెంబర్ 13):**

హనుమకొండ జిల్లా ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో శనివారం రోజున వీరభద్రస్వామి కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావు ఆదేశాల మేరకు శనివారం రోజున శ్రీ వీరభద్ర భద్రకాళి అమ్మవార్ల దేవి సమక్షంలో అర్చకులు ఎల్కుర్తి సీఐ పులి రమేష్ గారికి చాలువతో సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాంబాబు రాజయ్య సీఐ పులి రమేష్ గురించి మాట్లాడుతూ పెండ్లి పోలీసుగా ప్రజలను ప్రజలను రక్షించడంలో మరియు రక్షణలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు విద్య బోధన అందించి ముగించుకొని తిరుగు ప్రయాణంలో వాగు ప్రవాహంతో పెరగడంతో తక్షణమే 100 ఫోన్ చేయగా తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బందితో మరియు గ్రామ ప్రజల సహకారంతో ప్రాణాలను తెగించి ఉపాధ్యాయుని కాపాడిన ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ కు మరియు ముల్కనూర్ ఎస్సై రాజుకి పోలీస్ సిబ్బందికివీరభద్ర స్వామి సమేత భద్రకాళి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సహస్రనామాలతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అర్చకులు వినయ్ రమేష్ ఆలయసిబ్బంది పాల్గొన్నారు



# అంగన్వాడి కేంద్రాలకు పురుగుల బియ్యం

**చోడవరంనీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలకు పురుగుల బియ్యం సరఫరా అవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే బియ్యం లో పెంకు పురుగులు, తెల్ల పురుగులు దర్శనమిస్తున్నాయి. శనివారం అంగన్వాడి కేంద్రాల్లో వండేందుకు బియ్యం తియాగా పురుగుల దర్శనమిచ్చాయని అంగన్వాడి టీచర్లు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలకు సరఫరా జరిగిన బియ్యంలోనూ ఇదేవిధంగా పురుగులు ఉన్నాయని కొంతమంది ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. తమకు డిపో నెంబర్ 24 డీలర్ ఉగ్గిన సత్య రావు బియ్యం సరఫరా చేస్తున్నట్టు ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు చెబుతున్నారు. తమకు వచ్చిన బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని, తాను ప్యాకింగ్ చేయలేదు కదా అని డీలర్ చెబుతున్నారు.



# మాకు న్యాయం చేయండి మహాప్రభో

వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేసుకొని శవాన్ని చేతిలో పెట్టారు
మా ప్రమేయం లేకుండానే అంబులెన్సులో తరలించి మాపై నిందలా
సమగ్ర విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు చేశాం
మీడియా సమావేశంలో బాధితులు జర్పుల రమేష్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 13:**




వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేసుకుని తమ చేతిలో కొడుకు శవాన్ని చేతిలో పెట్టారని, మా ప్రమేయం లేకుండా అంబులెన్స్‌లో తరలించి ఆ పై మాపై నిందలేస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని బాధితులు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అనేపురం, వెంకట్ తండా గ్రామానికి చెందిన జర్పుల రమేష్ కుటుంబీకులు కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో రమేష్ మాట్లాడుతూ తన కొడుకు అరవింద్‌కు జ్వరం వస్తుండడంతో ఖమ్మం సాయిరామ్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌లో చేర్పించామన్నారు. ఆరు రోజుల ట్రీట్మెంట్ అనంతరం వెంటిలేటర్ పై బాబు ఉన్నారని చెప్పేసి మాకు తెలియకుండానే వారి హాస్పిటల్ అంబులెన్స్‌లో నన్ను బెదిరించి అదే హాస్పిటల్ లోకి పంపించారని, ఎక్కడకని అడిగినా ఏమీ చెప్పకుండా తమ గ్రామానికి వెళ్లే రోడ్డుకి తీసుకెళ్లారని, మార్గం మధ్యలో వారికి సంబంధించిన ఇద్దరు డాక్టర్లు వచ్చి బాబుకి ఉన్న వెంటిలేటర్‌ను తీసి మీ బాబు ఎప్పుడో చనిపోయారు, అక్కడే చెప్తే మీరు గొడవ చేస్తారని మమ్మల్ని పంపించారని చెప్పడంతో కన్నీరుమున్నీరయ్యామని తెలిపారు. తమ బాబుకి గతంలో ఉన్న అనారోగ్యా సమస్యలను చెప్పామని, ఏం కాదు మా వంతు ప్రయత్నం తాము చేస్తామని హాస్పిటల్లో చేర్చుకున్నారని అన్నారు. సీరియస్ గా ఉందని ఐసీయూలో ఉంచి మమ్మలెవ్వరినీ బాబు దగ్గరికి వెళ్లనీయకుండా చేశారని వాపోయారు. ఆరు రోజుల వరకు బాబుకు ట్రీట్‌మెంట్ నడుస్తోందని, లక్ష రుపాయలు కడితే 48 గంటల్లో రికవరీ అవుతారని, ఎలాంటి ఇబ్బంది లేదు అని చెప్పేసి రెండు రోజుల తర్వాత మీ బాబు కోమాల్లోకి వెళ్లారని, అతనికి సిటీ బ్రెయిన్ స్కాన్ తియ్యాలని చెప్పారన్నారు. సిటీ బ్రెయిన్ స్కాన్ చేయించి తర్వాత డయాలసిస్ చేయాలని చెప్పారని, నిమ్స్‌లో లివర్లు పాడయ్యాయని చెబితే డయాలసిస్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించినట్లు తెలిపారు. డయాలసిస్ చేసిన తర్వాత బాబు వెంటిలేటర్ మీద ఉన్నాడని మీరు పూర్తి ఫీజు కట్టాలని లక్షల్లో డబ్బులు వసూలు చేసి మాకు తెలియకుండానే వారి అంబులెన్స్ లో మా గ్రామానికి వెళ్లే మార్గంలోకి తీసుకెళ్లారన్నారు. మార్గం మధ్యలో తాము సాయిరామ్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ సిబ్బంది అని, మీ బాబుకు ఉన్న వెంటిలేటర్ తీసేయమని చెప్పి మమ్మల్ని పంపించారని, మీ బాబు చనిపోయారని చెప్పారన్నారు. మా ప్రమేయం లేకుండా వారి అంబులెన్స్ లోనే బయటికి పంపించాల్సిన అవసరం ఏమి వచ్చిందన్నారు. పేషెంట్ కండిషన్ ఏమైనా ఉంటే అదే నాకు వివరించి ప్రత్యామ్నాయం చూయించాలి కానీ నా ప్రమేయం లేకుండానే వారి అంబులెన్స్ లోనే తీసుకెళ్లడంతోనే మాకు అనుమానాలు కలిగాయని అన్నారు. ఈ విషయమై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్ తల్లి ఆదిలక్ష్మి, చందులాల్ కోటేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్.రవి, కిషన్ నాయక్, సిరి, రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

## నగర మేయర్ గుండు సుధారాణి

## కేరళ అర్బన్ కాంక్లేవ్- 2025 సదస్సులో ప్రసంగించిన మేయర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరాభివృద్ధి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.కేరళ ప్రభుత్వం తొలి సారిగా కేరళ అర్బన్ కాంక్లేవ్- 2025 పేరుతో నిర్వహిస్తున్న మేయర్ ల ఫోరం సదస్సులో కేరళ మున్సిపల్ శాఖ మంత్రి/కేరళ అర్బన్ ఎన్ క్లేవ్ - 2025 చైర్మెన్ రాజేష్ కొచ్చి మేయర్ అనిల్ కుమార్ కొలంబియా,సౌత్ ఆఫ్రికా, ఆఫ్రికా బ్రెజిల్ మాల్దీవ్స్ వివిధ రాష్ట్రాల నుండి హాజరైన మేయర్ ల సదస్సులో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పాల్గొని రెండవ రోజు శనివారం గ్రేటర్ వరంగల్ నగరం లో వేగవంతమైన పట్టణీకరణ సమష్టి స్థిరమైన అభివృద్ధి, సామాజిక పురోగతి కొరకు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూలంకషంగా వివరించారు.
ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణా రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి వరంగల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని, అందులో భాగంగా వరంగల్ మాస్టర్ ప్లాన్ ను ఆమోదించారని అన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యు జి డి ఏర్పాటుకు ఇప్పటికే రూ 4170 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకొంటున్నారని అన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, హుజూరాబాద్ వద్ద రూ.150 కోట్ల వ్యయంతో 25 ఎకరాల స్థలంలో 6 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను నెలకొల్పుటకు చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నయని అన్నారు.వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా నగరంలో ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి పి లు, ఎస్టీపీలు, బయో మైనింగ్ తో పాటు బయో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు విండ్రో కంపోస్టు యూనిట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు నగరంలోని రెండు కూరగాయల మార్కెట్ లలో అక్కడి కూరగాయల వ్యర్థాలతో బయో గ్యాస్ ప్లాంట్ ల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ నగర ప్రాంతాల్లో వరదల నియంత్రణ, భూగర్భజలాల రీఛార్జ్ మరియు పర్యావరణ పరిరక్షణకు, పర్యాటకులను ఆకర్షించే విధంగా స్పాంజ్ పార్కుల ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిడబ్ల్యు ఎంసీ లోని (ఇన్టిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్) ద్వారా పారిశుధ్యం వాతావరణ మానిటరింగ్ వాయువు, శబ్దం, వర్షపాతం, ఉష్ణోగ్రత వంటి వాతావరణ సంబంధిత డేటా సేకరణతో పాటు డిజిటల్ మునిసిపల్ సేవల మెరుగుదల, అత్యవసర స్పందన, విపత్తుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి సేవలు అందిస్తున్నామని అన్నారు.



బల్దియా తరఫున ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల తో పాటు రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేయడానికి నూతనంగా తీసుకువచ్చిన బిల్డ్ నౌ లో %ూ×% టెక్నాలజీ వినియోగిస్తూ అధునాతన సాంకేతికతను తీసుకురావడం జరిగిందని, కార్పొరేషన్ స్వయం సమృద్ధి సాధించడానికి ల్యాండ్ లేఔట్స్ ద్వారా ఓపెన్ స్పేసెస్ లలో పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందని, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్( పి పి పి)విధానంలో అభివృద్ధి పనులు సచేపడుతూ కేటాయించి ఆర్థిక వనరులను పెంపొందించుకోవడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నగరానికి మంజూరుచేసిన స్టాంపు డ్యూటీ నిధులను నగర అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని అన్నారు. కార్పొరేషన్ స్వయం సమృద్ధిని సాధించడానికి చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ప్రజల నుండి పన్నులను వసూలు చేయడం భువన్ యాప్ ద్వారా ప్రాపర్టీని అస్సెస్ చేయడం, మై జిడబ్ల్యు ఎంసీ ఆప్ ద్వారా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం జరుగుతున్నదని అన్నారు. జిడబ్ల్యుఎంసీ బడ్జెట్ లో ప్రతీ ఏటా 10% గ్రీనరీ అభివృద్ధికి నిధులు కేటాయించి పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంచుతున్నట్లు తెలిపారు.జీ డబ్ల్యు ఎం సి ఆస్తి పన్ను చెల్లింపుల కోసం డిజిటల్ బార్‌కోడ్‌లను (క్యూ ఆర్ కోడ్‌లు) ఉపయోగించే విధానాన్ని రాష్ట్రంలోనే తొలి సారిగా ప్రవేశపెట్టి పన్ను చెల్లింపుదారులు మొబైల్ యాప్‌లు/ ఆన్‌లైన్ పోర్టల్‌ల ద్వారా తక్షణమే చెల్లించడానికి అసెస్‌మెంట్ నోటీసులపై కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లించే వెసులుబాటు కల్పించినట్లు మేయర్ తెలిపారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి పలు నగరాల మేయర్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 19న మార్కాపురంలో జాబ్ మేళ దీపక్ మీడియా

**మార్కాపురం సెప్టెంబర్ 13**

**నీలగిరి వార్త: ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్,, జిల్లా ఉపాధి సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19న మార్కాపురంలో జాబ్ మేళా నిర్వహించినట్లుగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి “రవితేజ తెలిపారు మార్కాపురం హెచ్ పి హెచ్ ఎస్ బాలికలు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు దాదాపు పది బహుళ కంపెనీలు పాల్గొన్నారు తెలిపారు.18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వరకు ఆసక్తి కలిగిన నిరుద్యోగులు పాల్గొనాలని కోరారు. రవితేజ డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్.

# లెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏ.పీ.వో.ల అసోసియేషన్ కమిటీ

**మార్కాపురం సెప్టెంబర్ 13 నీలగిరి వార్త : ప్రతినిధి**

మార్కాపురం ప్రకాశం జిల్లా కలెక్టర్గా నూతనంగా విధులలో చేరిన జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ఏపీవో ల అసోసియేషన్ అధ్యక్షులు జీవరత్నం, ఉపాధ్యక్షులు కొండయ్య, జాయింట్ సెక్రెటరీ ధనుంజయ వర్మ,మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వెంకటేశ్వర్లు, నాగరాజు,గురువర కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

# నగరం నడిబొడ్డున నృసింహుడు కొసగుండ్లశ్రీలక్ష్మీనృసింహక్షేత్రం

**చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**



లినగరం సిగలో ఎన్ని చారిత్రక ప్రదేశాలు, ఎన్నెన్ని తెలుగు వెలుగు సంస్కృతుల పూలచెండ్లు.వన్నె తరగని చరిత్రకథలను దాచుకుంది భాగ్యనగరం. మూసీనది తన ఒడ్డున నిదురించే పాతగాథలను రోజూ గాలిపాటలుగా వినిపిస్తుంది. అందులో ఒక చారిత్రక సంభాషణ మననగరంలోనిలిచైతన్యపురిలిలో కొసగండ్ల నర్సింహస్వామి గుట్ట చాలా ప్రసిద్ధం. చిన్నరాతిబోడు మీద పేర్చినట్లున్న రెండు రాతిగుండ్ల కింద సొరికెలో నర్సింహస్వామి వెలిసాడు. అందులో కొన్ని ఆదిమానవుల రాతిపనిముట్లు, మట్టికుండల వంటివి దొరికాయని భద్రపరిచినట్టు ఆ ఆలయ అర్చకులు చెప్పారు.

అవి ప్రదర్శిస్తే మరి కొంత కొత్త సమాచారం చరిత్ర లో చేర్చవచ్చు. ఉత్తరవాహినియై ప్రవహిస్తున్న మూసీ ఒడ్డున ఎన్నుకుని విహారాన్ని నిర్మించినట్లున్నారు బౌద్ధులు.నది ఒడ్డున చెక్కి వున్న విగ్రహం గంగాదేవతదై వుంటుంది. అక్కడి రాళ్ళపై అతిపెద్దపాదపు గుర్తు వుంది.అది సహజంగా ఏర్పడినా, లేక చెక్కినా అది దేవుని పాదంగా భక్తులు పూజిస్తుంటారు. ఇక్కడ అదే జరుగుతున్నది.మన చైతన్యపురిలోని కొసగండ్ల నరిసింహస్వామిగుట్ట మీది ప్రాకృతశాసనం విష్ణుకుండిన రాజు గోవిందరాజు పేరుమీద కట్టిన గోవిందరాజవిహారంలో గుట్ట గుండురాయిపై చెక్కించ బడి వుంది. దానిలో ‘ పుథగిరి యను చోటున మహావిహారము నొకదానిని ప్రతిష్టించిన వసుదేవ సిరిదాముడను మహావీతరాగుని పిండపాతికశాఖకు చెందిన దామధరుడను(బౌద్ధసన్యాసి)యొక్క (శిష్య)పరంపరలో చేరిన బమ్రదేవ (థ)విరుని యొక్క శిష్యసంఘమున చేరిన (దేచెవ చేత?) గోవిందరాజ విహారమునకు గంధాదులను, వస్త్రాదులను భద్రము చేయు(కొరకు) (వారి కొరకు) శిలా(నిర్మిత) సంవాసగృహము ప్రతిష్టించబడెను’ అని తెలుస్తున్నదని జులై 1983 భారతి సంచికలో ప్రచురించబడిన తనవ్యాసంలో రాసారు చారిత్రక పరిశోధకులు పి.వి.పరబ్రహ్మశాస్త్రిగారు.

ఈ శాసనం వల్ల 1.ఇదే హైద్రాబాద్ లో దొరికిన తొలి ప్రాకృతశాసనం. 2.మన నగరచారిత్రకకాలం క్రీ.శ. 2వ శతాబ్దానికి పూర్వానికి చేరుతున్నది. 3.మన చైతన్యపురి ఒకప్పుడు బౌద్ధుల చైత్యాలపురి అయి వుంటుందని, హీనయానశాఖకు చెందిన పిండపాతిక సంప్రదాయపు భిక్షువుల విహారముండేదని చెప్పవచ్చు. 4.విష్ణుకుండినరాజ్యస్థాపకుడు గోవిందవర్మ ఈ విహారాన్ని నిర్మించాడు. 5.శాసనలిపిని బట్టి విష్ణుకుండినకాలం క్రీ.శ. 360-400 సం.ల మధ్య నిలుపుటకు ఆధారం లభించింది. 6. ఈ శాసనలిపిలో ఉత్తరదేశపు పద్ధతులు కనపడ్డం వల్ల సముద్రగుప్తుని దండయాత్రా ప్రభావం ఈ ప్రాంతంలో మిగిలివుండేమోనని రూఢి అవుతున్నది.పి.వి.పరబ్రహ్మశాస్త్రిగారు ఈ దేవస్థానపు కార్యకర్తల సహాయంతో మూడురోజులపాటు నిచ్చెనమీద నిలబడి కష్టపడి రాసుకుని, అక్షరాలు కూడబలుక్కుని చదివి ఈ శాసనాన్ని పరిష్కరించారు. వారి శాసనపాఠం, భారతిలో వారి





వ్యాసంలో పొందుపరచబడింది ఇక్కడే అపరిష్కృతమైన మరో శాసనం వుంది. దాన్ని కూడా చదవగలిగితే మన నగర చరిత్రలో కాదు. కొత్త తెలంగాణాచరిత్రలో మరో పేజీ చేరుతుంది.ఈ విహారాన్ని నేను వేముగంటి మురళీకృష్ణ ఒకసారి, మరొకసారి వేముగంటి మురళీకృష్ణ, కట్టా శ్రీనివాస్, కొండ్రెడ్డి భాస్కర్, నంద కిశోర్ లు ప్రత్యేక కథనం కోసం కలిసి నేడు కలియ తిరిగి చూసి పరిశీలించి వెలుగులోకి తేవడం చేసాం!

# భారత్,చైనాలపై టారిఫ్‌ల విధించండి

## జి-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి

## ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపడానికేనంటూ వెల్లడి

**వాషింగ్టన్,సెప్టెంబర్13నీలగిరి వార్త**

రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు-, జి 7 దేశాలు అంగీకరించినట్లు- తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టు-బడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు.

ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యా (షశ)పై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనా లపై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు- తెలుస్తోంది. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలు కూడా సిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాల ముందుపెట్టడం గమనార్హం.

# పితృపక్షాల్లో తర్పణాలు వదలాలి

**తిరుపతి,సెప్టెంబర్13నీలగిరి వార్త**

పిత్రు దోషం ఉంటే ఏ పని చేసినా కలసి రాదు.. ఆరోగ్య సమస్యలు.. ఆర్థిక సమస్యలు.. అన్ని రకాలుగా ఇబ్బందులు వేధిస్తూ ఉంటాయి. పితృదోషం నివారణకు మహాలయ పక్షాల్లోకొన్ని పద్ధతులను పాటించాలని పండితులు చెబుతున్నారు. తించిన మనపూర్వీకులకు ఏటా తర్పణాలు వదలాల్సి ఉంటుంది. వారుచనిపోయినతిథి ఆధారంగా ఏటా తద్దినం లాంటిది పెట్టాలి. అలా చేయనిపక్షంలో పితృపక్షాల్లో అయినా తర్పణాలు వదలాలి. ప్రస్తుతం పిత్రు పక్షం.. మహాలయ పక్షాలు కొనసాగుతున్నాయి. పిత్రు దేవతలను అర్చించేందుకు.. వారి ఆశీస్సులు లను పొందేందుకు .. పిత్రు దేవతలు ఈ నెల 21 వ తేది వరకు అంటే బాద్రపదమాసం అమావాస్య వరకు భూమిపై సంచరిస్తారని ఓ నమ్మిక. బాద్రపదమాసం చివరి 15 రోజులు అంటే కృష్ణ పక్షంలో పితృదేవతలను సంతృప్తి పరచాలని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు అసంతృప్తితో ఉంటే వారి వారసులు అనేక ఇబ్బందులు పడతారని, ఆర్థిక సంక్షోభం.. ఆరోగ్య సమస్యలు కలుగుతాయని చెబుతున్నారు పండితులు. పూర్వీకులను సంతృప్తి చెందితే.. ఈతి భాధలు.. ఆర్థిక బాధల నుంచి.. ఆర్థిక బాధల నుంచి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఒక్కోసారి .. పూర్వీకులకు ఆబ్దికాలు నిర్వహించడం సాధ్యపడకపోవచ్చు. అలాంటి సమయంలో వారి ఆకలి తీరక వారసులకు శాపం పెడతారు. అలాంటి వారు పిత్రు పక్షాల్లో అంటే బాద్రపద మాసం కృష్ణ పక్షంలో పూర్వీకులకు శ్రాద్ధం.. పిండ ప్రదానం.. తర్పణాలు వదలాలని పండితులు చెబుతున్నారు. అలాకాని పక్షంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటారు. ఎంత సంపాదించినా చేతిలో చిల్లిగవ్వ ఉండదు. ఎప్పుడూ ఏదో అనవసరమైన తప్పని ఖర్చులు వెంటాడుతుంటాయి. అప్పులు పెరగుతాయి. అంతే కాదు వివాహం విషయంలో చాలా సమస్యలు వెంటాడుతాయి.

సంబంధాలు నిశ్చయమైనట్లే అయి ఆగిపోతాయి. ప్రతి విషయంలో ఉద్రిక్త పరిస్థితులు ఉంటాయి. కొంతమంది ఎప్పుడూ అనారోగ్యానికి గురవుతుంటారు. దీర్ఘకాలిక రోగాలు వేధిస్తుంటాయి. ఏ విషయంపై శ్రద్ధ పెట్టలేకపోతారు. ప్రతి పని విషయంలో కూడా ఆటంకాలు ఏర్పడుతాయి. ఇలాంటి సంకేతాలు జీవితంలో తరచూ సంభవిస్తుంటే.. అలాంటి వారికి పూర్వీకుల శాపం ఉందని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు మరణించిన తిథి రోజు కచ్చితంగా శ్రాద్ధ కర్మలు నిర్వహించాలి. పితృపక్షాలసమయంలో పెద్దలకు..ఆహారం.. నీరు..నువ్వులతో .. తర్పణాలు వదలాలి. పూర్వీకులను అర్చించాలి. బ్రాహ్మణులకు స్వయం పాకం .. దక్షిణ.. వస్త్రదానం చేయాలి. పేదలకు, పేదలకు ఆహారం, బట్టలు, ధాన్యాలు, డబ్బు.. దానం చేయాలి. ఇలా చేయడం వలన పూర్వీకుల ఆత్మ శాంతించి సౌఖ్యం లభిస్తుందని పురాణోక్తి.

## తెలంగాణ ఆకాంక్షను చాటిన సకలజనుల సమ్మె

## ఆనాటి ఘట్టానికి 14 ఏల్లు పూర్తి...కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్,సెప్టెంబర్13నీలగిరి వార్త**

తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ సమాజం ఒక్కటైందని చెప్పారు. సబ్బండ వర్గాలు ఏకమై 42 రోజులపాటు- శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేశారన్నారు. ఔర్ ఏక్ ధక్కా..తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లెలా తెలంగాణ ప్రజలు నినదించారని గుర్తుచేశారు. సకల జనుల సమ్మెకు శనివారంతో 14 ఏండ్లు పూర్తయిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42 రోజుల పాటు- శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది. సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వాములయ్యి, ఔర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లెలా తెలంగాణ ప్రజలు నినదించారు. నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కింది రాష్ట్రాలకే మిగులు జలాల హక్కు

## విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు

**గుంటూరు,సెప్టెంబర్13నీలగిరి వార్త**

మిగులు జలాలలను కింది రాష్ట్రాలు ఉపయోగించుకునే హక్కు ఉందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. గోదావరి మిగులు జలాలను ఉపయోగించుకునే హక్కు ముమ్మాటికీ ఎపికి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో కోస్తాంధ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన అన్నారు. గుంటూరు బాలానంద కేంద్రంలో ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో ’నదీ జలాల హక్కుల పరిరక్షణ, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం’పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ కేంద్రీకృతంగా అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేశారన్నారు. గత 40 ఏళ్లలో ఒక్క భారీ సాగునీటి ప్రాజెక్టు కూడా కోస్తాంధ్రకు రాలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం దశాబ్దాలుగా జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం అంతా రైతుల అవసరాల కోసమే జరగాలని చెప్పారు. మిగులు జలాలు వాడుకునే హక్కు చివరి రాష్ట్రం ఏపీకి ఉంది. ఒక బేసిన్‌నుంచి మరో బేసిన్‌కు నీరు తరలించుకోవచ్చు.ఈ విషయాలు బచావత్ ట్రైబ్యునల్ గతంలో స్పష్టం చేసింది. కానీ తెలంగాణ అనవసర రాద్ధాంతం చేసి మిగులు జలాలపై అసత్య ప్రచారం చేస్తోంది. దీన్ని సాకుగా చూపి తెలంగాణ అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. కింద సముద్రంలోకి పోతున్న జలాలపై పేచీ పెట్టడం సరికాదన్నారు. బనకచర్ల పేరుతో ఇటీవల చంద్రబాబునాయుడు కొత్త ప్రతిపాదన తేగా తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో ఇప్పుడు దీనిని బలంగా ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో ఈ ప్రతిపాదనలపై వివిధ వేదికల ద్వారా ప్రచారం చేయిస్తున్నట్లు అర్థం అవుతోంది.

------------------

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులు

ఎల్బీనగర్ నీలగిరి వార్త సెప్టెంబర్ 13 ): కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దిరామయ్యని ఆయన అధికారిక నివాసం లో శనివారం కుటుంబ సభ్యులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు



## భారతీయ జనతా పార్టీ సేవా పక్షం నవాబ్ పేట్ మండల కార్యశాల

సేవ పక్షం అనేది కేవలం కార్యక్రమం కాకుండా ప్రతి కార్యకర్త హృదయంలో ఉండాలి

17 నుండి 2 వరకు నిర్వహించే సేవ పక్షం కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొనాలి

ముఖ్య అతిథులు చేవెళ్ల మాజీ శాసనసభ సభ్యులు కే ఎస్ రత్నం

నవాబుపేట్ మండల అధ్యక్షుడు చంద్రకాంత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవాపక్షం మండల స్థాయి కార్యక్రమాల నిర్వహణ గురించి ఈరోజు నవాబుపేట మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల కార్యశాల మండల అధ్యక్షులు చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కే.ఎస్ రత్నం , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి , మండల ఇంచార్జీ కృష్ణ గౌడ్ పాల్గొన్నారుసేవా పక్షం అనేది కేవలం కార్యక్రమం కాకుండా ప్రతి కార్యకర్త హృదయంలో ఉండే నిబద్ధత, సమాజానికి సేవ చేయడం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుంది. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే సేవా పక్షం కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తర్వాత 1. అతి వర్షం కారణంగా పంట నష్టం 2. రోడ్ల దుస్థితి గురించి, రోడ్లు పూర్తిగా ధ్వంసమైన కారణంగా నిరసనగా బీజేపీ పార్టీ ఆఫీస్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పాదయాత్రగా బయలుదేరి రోడ్లను వెంటనే బాగు చేయించాలని, రైతుల పంటనష్టం పై ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్టేట్ ఐటీ సెల్ కో-కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు మాజీ సర్పంచ్ లు జైపాల్ రెడ్డి, బందయ్య గౌడ్, రత్నం, రామచంద్రయ్య జిల్లా నాయకులు గలయ్య మండల ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, రత్నం, రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి రవీందర్ యువమోర్చ అధ్యక్షులు శ్రీహరి, బూత్ అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు

- రాజ్ కుమార్ ఆధ్వర్యంలో

పేద విద్యార్థులకు బ్యాగులు స్లేట్స్ పంపిణీ

తాండూరు, సెప్టెంబర్ 13 :

జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆర్. కృష్ణన్న పుట్టినరోజు పురస్కరించుకొని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని 25 వ వార్డు అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు చిన్నారులకు స్కూల్ బ్యాగులు, స్లేట్లు , బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ వేడుకల్లో రిటైర్డ్ ఎస్సై సాయప్ప , మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ , రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకూర్ బీసీ సంఘం మహిళా సంఘం ప్రతినిధులు అనిత, నరసమ్మ, మంజుల, విజయలక్ష్మి, జగదీశ్వరి మండలాల అధ్యక్షులు నరేందర్ బసంత్ కుమార్ బిసి నాయకులు గడ్డం వెంకటేష్, జోసఫ్, పరమేష్, టైలర్ రమేష్, అశోక్ ప్రజారాజ్యం, బసవరాజ్ బాలాజీ రాథూర్, అజిత్ రాథూర్,, గోపాల్, రాజు, యువకులు మరియు అంగన్వాడి టీచర్లు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు

నవాబుపేట మండల పలు గ్రామాల నుండి కాంగ్రెస్

బిజెపి నుండి బిఆర్ఎస్ లో చేరిక

మాజీ ఎంపీపీ బందెయ్య గౌడ్ తో పాటు మాజీ సర్పంచులు

ఎంపీటీసీలు చేరిక

బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు అంత మొల్ల దయాకర్ రెడ్డి సమక్షంలో

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవపేట్ మండల పరిధిలోని పలు గ్రామాల నుండి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు కాంగ్రెస్ బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో భారీ గా చేరుతున్నారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా రైతులకు ఎలాంటి మేలు చేయలేక పోయింది అదేవిధంగా గ్రామాలలో కాంగ్రెస్ పైన నమ్మకం పూర్తిగా పోయిందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి విమర్శించారు అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని రాష్ట్ర నాయకులు నాగేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఇక ముందు ముందు నవాపేట్ మండలంలో నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ బిజెపిని వీడి బి ఆర్ఎస్ లో చేరడం ఖాయమని పేర్కొన్నారు. కన్న తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని వదిలి ఇతర పార్టీలకు వెళ్లిన ప్రతి కార్యకర్తకు ఏమి చేయాలో తెలియకపోవడంతో తిరిగి సొంతగూటికి రావడంలో చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు నవపేట్ మండలం నుండి మాజీ ఎంపీపీ బందెయ్య గౌడ్ తో పాటు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు భారీ సంఖ్యలో రావడం పార్టీకి మండలంలో భారీ ఉత్సాహం ఏర్పడిందని పేర్కొన్నారు. పలు గ్రామాల నుండి. గోవర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ బందయ్య యాదవ్ ,జాఫర్, శ్రీనివాస్ నర్సింలు



మురళి గౌడ్ సలీం భిక్షపతి గౌడ్, రాజేందర్ గౌడ్ శివ గౌడ్ సాయి యాదవ్ శ్రీకాంత్ గౌడ్ వినయ్ గౌడ్, గేట్ వనంపల్లి గ్రామానికి చెందిన. నారాయణరెడ్డి విటల్ రెడ్డి వసంత్ రెడ్డి వేమారెడ్డి మాజీ సర్పంచ్ అశోక్ నర్సింలు జైపాల్ రెడ్డి రాములు మల్లేశం రూబెన్ కంచర్ల గ్రామానికి చెందిన శ్రీశైలం గోపాల్ శ్రీనివాస్ మల్లేశం జగదీష్ మహ్మదాన్ పల్లి పల్లి గ్రామానికి చెందిన, దుబ్బ మల్లయ్య మాది సర్పంచ్ బాలయ్య పెంటయ్య గోపాల్ మాజీ సర్పంచ్ కృష్ణ శ్యామ్ పలువురు నాయకులు కార్యకర్తలు మండల కార్యవర్గ సభ్యులు భరత్ రెడ్డి దయాకర్ రెడ్డి సమక్షంలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు. ముఖ్య సలహాదారులు విజయ్ కుమార్, నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చారి, శాంత కుమార్ ప్రధాన కార్యదర్శి మహేష్, బారాది నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ డాక్టర్ ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఉప్పల కుటుంబ సభ్యులు

ఎల్బీనగర్ నీలగిరి వార్త సెప్టెంబర్ 13):

ఇటీవల గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ గా ఎన్నికై శనివారం విధాన సౌదలో ప్రమాణ స్వీకారం చేసిన కర్ణాటక ఎన్నారై ఫోరం డిప్యూటీ చైర్పర్సన్ డాక్టర్ ఆరతి కృష్ణని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరెన్నో పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.




## నాగోల్ పిఎంఆర్ కన్వెన్షన్ లో ఘనంగా సఖి బజార్ (దసరా దీపావళి ఎడిషన్) ఎగ్జిబిషన్ ప్రారంభం

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 13) :

నాగోల్ లోని పిఎంఆర్ కన్వెన్షన్ లో సఖి బజార్(దసరా%d% దీపావళి ఎడిషన్) ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త , రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాగోల్ లో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఎగ్జిబిషన్ పేరుతో స్థానికులకు అవసరమైన పలు రకాల వస్తువులను ఒక చోట చేర్చి ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వారు ఇలాంటి ఎగ్జిబిషన్లు మరిన్ని ప్రాంతాలలో నిర్వహించి, వ్యాపార రంగంలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తరుణి, వెంకట్ మాధవరెడ్డి మాట్లాడుతూ..నాగోల్ పీఎంఆర్ కన్వెన్షన్ లో సఖి బజార్ పేరుతో ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటుచేసి మహిళలకు అవసరమైన పలు రకాల వస్త్రాలు, దుస్తులు, వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో హ్యాండ్లూమ్, గోల్డెన్ డైమండ్స్, డిజైనర్ బోటిక్స్, హోమ్ డెకర్, ఫ్యాషన్ జ్యువెలరీ, ఎలక్ట్రానిక్స్, హోం మేడ్ స్నాక్స్, స్టేషనరీ, కిడ్స్ వేర్, హెల్త్ కేర్ ప్రొడక్ట్స్ ఇలా పలు రకాల వస్తువులతో 84 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎగ్జిబిషన్ శనివారం, ఆదివారం రెండు రోజులు ఉదయం 10 గంటలనుండి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని స్థానిక, పరిసర ప్రాంతాల మహిళలు ఎగ్జిబిషన్ ను వచ్చి స్టాల్స్ ను సందర్శించి ఇక్కడ ఆఫర్లు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు నూకల పద్మా రెడ్డి, టీవీ9 యాంకర్ ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల పేరుతో రాజకీయం చేయడం సిగ్గు చేటు

- ఫీజు రీయింబర్స్మెంట్ బాకాయిలకు గత పాలకులే కారణం

- యూత్ కాంగ్రెస్ నాయకులు

తాండూరు, సెప్టెంబర్ 13 :

విద్యార్థుల పేరుతో రాజకీయం చేయడం సిగ్గు చేటని, ఫీజు రీయింబర్స్మెంట్ బాకాయిలకు గత పాలకులే కారణమని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మీరు చెల్లించిన ఫీజు రీయింబర్స్మెంట్స్ లెక్కెంతో చెప్పండన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ అనుబంధంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీ ల కళాశాలకు మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్స్ చెల్లించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదే అన్నారు. ఉద్యమ నాయకులుగా తాండూర్ లో తిరుగుతున్న ఉద్యమ నాయకుడికి పదేళ్ల మీ ప్రభుత్వంలో విద్యార్థులకు సంబంధించిన కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కిందని అన్నారు.పదేళ్లల్లో ఒక్క రోజు కూడ యూనివర్సిటీలను సందర్శించడానికి గత ముఖ్యమంత్రి సమయం దొరకలేద అని ప్రశ్నించారు.

ప్రజా ప్రభుత్వం సంకెళ్లు లేని రాజ్యం నడుస్తుంది దీనికి నిదర్శనం ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి సందర్శన, వచ్చే డిసెంబర్ లో కూడా ఓయూ లో భారీ బహిరంగ సభ పెట్టి యూనివర్సిటీలకు భారీ నిధులు కేటాయించబోతుంది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్, బిజెపి పాలనలో దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగులను మోసం చేస్తూనే వస్తున్నారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో 60 వేల నిరుద్యోగ కుటుంబాల్లో ఉద్యోగాలు ఇచ్చి వారి జీవితల్లో వేలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అన్నారు. తాండూర్ అభివృద్ధి గూర్చి మాట్లాడే నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో అగ్రహారం వీరేశం, మహేష్ అల్తాఫ్, సుధాకర్, రాఘవేందర్ రెడ్డి, శ్రీహరి, రఫిక్, ప్రశాంత్ నవీన్ తోపాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## స్వదేశీ జాగరణ్ మంచ్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ నియామకం

- స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా ప్రచార ప్రముఖ్ గా ప్రేమ్ కుమార్

- పూడూరు మండల కన్వీనర్ గా పెద్దిని వెంకటదాస్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



వికారాబాద్ జిల్లా స్వదేశీ జాగరణ్ మంచ్ కమిటీని ప్రకటించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పాలమూరు విభాగ్ సహ కార్యవాహ కేరెళ్లి అనంత్ రెడ్డి చేతుల మీదుగా వికారాబాద్ జిల్లా కన్వీనర్ గా భానూరు మహేందర్ రెడ్డి, మహిళా కన్వీనర్ గా ఎం.సుజాత, పర్యావరణ ప్రముఖ్ ఎల్.మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రచార ప్రముఖ్ య.ప్రేమ్ కుమార్ యాదవ్ ను నియమించారు. జిల్లా ప్రచార ప్రముఖ్ బాధ్యలు స్వీకరించిన పూడూర్ మండలం, దేవనినిగూడ గ్రామానికి చెందిన య.ప్రేమ్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా స్వదేశీ జాగరణ మంచ్ పూడూరు మండల కన్వీనర్ గా యాదవ్ సేవలు అందించారు. జిల్లా బాగ్ కో కన్వీనర్లు గా కె.వెంకట్ -వికారాబాద్, ఈ.అంజనేయులు -పరిగి, శివశంకర్- తాండూర్ నియమించారు. పూడూరు మండల స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ గా పెద్దిని వెంకటదాస్ ని నియమించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర కో కన్వీనర్ ఈశ్వర్ జీ, పాలమూర్ విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, విభాగ్ కుటుంబ ప్రబోధక్ ఎలకంటి పురుషోత్తం, వికారాబాద్ కన్వీనర్ ఈ.సురేష్ గౌడ్, పరిగి కన్వీనర్ కోస్గి కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అలుగు దుంకుతున్న కుమ్మరి కుంట చెరువు

హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 13):

గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి హయత్ నగర్ లోని కుమ్మరి కుంట చెరువు నిండు కుండలా నిండి అలుగు పారడంతో శనివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ స్వయంగా దగ్గరుండి చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్నటు వంటి గుర్రపు డెక్క చెత్తా చెదారాన్ని శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో వారం రోజుల్లో బతుకమ్మ పండుగ వస్తుండడంతో హయత్ నగర్ పరిసర కాలనీల మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కుమ్మరి కుంట ఆ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏంటమాలజి ఏఈ రవీందర్, సూపర్వైజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## యూరియా దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఐ వెంకట్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా వ్యాప్తంగా యూరియా నిల్వచేసి అధిక ధరలకు అమ్ముతున్నారన్న సమాచారం మేరకు నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి శనివారం పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న యూరియా దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా దుకాణదారుల నిల్వలు ధరల పట్టిక రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా వ్యాపారులు ప్రభుత్వం సబ్సిడీపై అందించే యూరియాను ఎట్టి పరిస్థితుల్లో నిల్వ ఉంచరాదని అధిక ధరలకు అమ్మ రాదని ఒకవేళ నిలువ చేసిన అధిక ధరలకు అమ్మిన చట్టపరమైనటువంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేసుకోవాలి

### అవగాహన సదస్సులో పాల్గొన్న పలువురు ఐ ఎన్ టి యు సి నాయకులు

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్ నందు శనివారం హుజూర్ నగర్ పట్టణ ఐ ఎన్ టి యు సి అనుబంధ ఫ్రూట్స్,చిరు పెట్టి వెండర్స్ యూనియన్ సమావేశం ట్రాఫిక్ నియంత్రణ కొరకు అవగాహన సదస్సు ఫ్రూట్స్ చిరు వ్యాపారుల యూనియన్ అధ్యక్షుడు మద్దం నాగేందర్ అధ్యక్షతన జరిగింది.

ఈ సదస్సుకి ముఖ్య అతిథిలుగా హుజుర్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి మోహన్,మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా ఫ్రూట్స్,చిరు వ్యాపారులు పెట్టి వెండర్స్ వారి వ్యాపారాలు చేసుకోవాలని,ఏదైనా ఇబ్బంది ఉంటె పోలీస్ డిపార్ట్మెంట్, మున్సిపాలిటీ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య,బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, మండల ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు మేళ్ళచెరువు ముక్కంటి,పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు పాశం రామరాజు యాదవ్,ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకుడు చింతకాయల రాము,పెట్టి వెండర్స్ యూనియన్ అధ్యక్షుడు జాన్ సైదా,గౌనీ లింగరాజు,బి.వేంకటేశ్వర్లు,షేక్ ఉస్మాన్,లలిత,రమణ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీ ధరలకే యూరియాను విక్రయించాలి. యూరియాను అక్రమంగా నిల్వ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు చండూరు సిఐ ఆదిరెడ్డి

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 13:**

ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు ఎంఆర్పి ధరలకే యూరియాను విక్రయించాలని చండూరు సీఐ ఆదిరెడ్డి అన్నారు. శనివారం చండూరు పోలీస్ స్టేషన్లో ఫర్టిలైజర్ డీలర్ల కు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అక్రమంగా యూరియాను నిల్వ చేసి కొరత సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఏ డి ఏ వేణుగోపాల్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ డీలర్లు ఎవరైనా యూరియాను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అదేవిధంగా అటువంటి షాపు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని సూచించారు. దుకాణదారులు ప్రతినిత్యం స్టాక్ బోర్డ్, రిజిస్టర్, ఈపాస్ యంత్రాలను అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూరు ఎస్సై వెంకన్న, మండలం ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రామావత్ బాలోజీ నాయక్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నల్లగొండజిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ఇటీవల పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా రమావత్ బాలోజీ నాయక్ కు శనివారం కొండమల్లేపల్లిలోని ఎన్ హెచ్ ఆర్ సి కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజం నిర్దేశకులని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం కోసం అనునిత్యం పాటుపడతారని తెలిపారు. మరిన్ని అవార్డులు పొంది విద్యార్థుల ఉన్నతి కోసం పనిచేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో పెద్ది శెట్టి సత్యనారాయణ,గార్లపాటి శ్రీనివాసులు, ఎండి అల్తాఫ్, ఎస్డి నజీర్, కొండ్రెడ్డి శ్రీనివాస్, కేక్డిగౌండ యాదగిరి ఎండి జాకీర్ , బి .అనిల్, ఎండి పహీం, తదితరులు పాల్గొన్నారు.




## ముందస్తు అక్రమ అరెస్టులు సరైనది కాదు త్రిబుల్ ఆర్ బాధితులు

**గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 13:**

త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు తమ గోడును మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చెప్పుకోవాలని లేదని నల్గొండకు వెళ్లాలని నిర్ణయించుకోవడంతో రైతులను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని రైతు సంఘం జిల్లా నాయకుడు చాపల మారయ్య అన్నారు.ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్ మార్పు చేయాలని, భూములు, ఇండ్లు కోల్పోయిన రైతులకు న్యాయమైన మద్దతు కల్పించాలని వామపక్షాలు నిరంతరం ముందుకు వస్తున్నాయని చెప్పారు. చౌటుప్పల మండల కేంద్రంలో నిన్న జరిగిన ధర్నా కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ రోజు తెల్లవారుజామున వామపక్ష నాయకులు, సిపిఐమండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, అలాగే మరికొంత మంది రైతు నాయకులను అక్రమంగా ముందస్తుగా అరెస్ట్ చేయడం అస్వీకరించదగిన చర్య అని,ఇది ప్రజా సంక్షేమాన్ని దాటి ప్రభుత్వ నిర్బంధ చర్యగా భావించామని ఆయన పేర్కొన్నారు.భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ కంటే డబుల్ రేటు నష్టపరిహారం చెల్లించాలని, భూమివారి కోసం భూమితో భూమి, ఇండ్లకే ఇండ్లు కట్టించి వారికి ఆశ్రయం కల్పించాలని, సరైన న్యాయం జరగకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో న్యాయ మార్గాల కోసం నిరంతర ప్రజా ఉద్యమాలు చేపడతామని రైతు సంఘం జిల్లా నాయకుడు చాపల మారయ్య తెలిపారు.

అరెస్ట్ అయిన వారిలో రైతులు మోదుగు సత్తిరెడ్డి,,శేఖర్ రెడ్డి,బండారు అంజయ్య, భీమనపల్లి మారయ్య,కట్ట వెంకన్న, చెరుకుపల్లి వెంకటయ్య,పబ్బు మారయ్య,గుమ్మికొండ అల్వాల్ రెడ్డి,వర్కాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ ఎ2 వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం

**దేవరకొండ నీలగిరి వార్త**




దేవరకొండ పట్టణంలోని ఎస్సీ ఏ , టు బాలుర వసతి గృహంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని వసతి గృహ సంక్షేమ అధికారి భూతరాజు దిలీప్ కుమార్ అధ్యక్షతన శనివారం జరిగింది. 30 మంది తల్లిదండ్రులు హాజరు కాగా, వసతి గృహంలో అందే అటువంటి సౌకర్యాలపై వివరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కీర్తి మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో టీఎన్జీవో డివిజన్ అధ్యక్షురాలు రుణాదేవి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి , హెచ్ డబ్ల్యు ఓ ఫోరం డివిజన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో అనేకమైనటువంటి వసతులను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి భూతరాజు దిలీప్ కుమార్, హుస్సేన్ ,వెంకట్ రాములు, నాగిళ్ల శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు పొగాకు గీతా, జంగయ్య , ఏఎన్ఎం, ఆశ వర్కర్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ ఈనెల 17న బ్రహ్మంగారి 34వ వార్షికోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీమద్విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ 34వ వార్షికోత్సవ పోస్టర్ను శనివారం దేవాలయంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న దేవాలయంలో అంగరంగ వైభవంగా ఉదయం తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు జాతీయ పతాకం తోపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించి తీర్థప్రసాదాలు రాత్రి సమయం స్వామివారి పల్లకి సేవ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చేపూరి జగన్, అధ్యక్షులు చొల్లేటి భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజీ శ్రీనివాస చారి, కోశాధికారి మహేశ్వరం వేణుగోపాల చారి, ఆలయ పురోహితులు చేపూరి గోవర్ధన చారి ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## గన్యా నాయక్ తండాలో మెగా ఉచిత వైద్య శిబిరం

### నేనావత్ కిషన్ నాయక్ ఆర్థిక సాయంతో ఉచిత మెగా వైద్య శిబిరం
### 150 మందికి ఉచితంగా పరీక్షలు మందులు అందజేత
### 15 మందికి కంటి శాస్త్ర చికిత్స కు గుర్తింపు

**దేవరకొండ నీలగిరి వార్త**

వైద్యం విద్య లయన్స్ క్లబ్ కు రెండు కళ్ళు లాంటివని వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు పాఠశాలలో మోటివేషన్ క్లాసులను నిర్వహిస్తూ విద్యా వైద్యభివృద్ధికి కృషి చేస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ మండలంలోని గన్యా నాయక్ తండాలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నేనావత్ కిషన్ నాయక్ ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసి ఆయనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ యశోద మలక్పేట ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి, బీపీ, షుగర్, 2డికే ,ఈసీజీ, తోపాటు గైనక్, జనరల్ మెడిసిన్ పదిమంది వైద్యులతో ఏర్పాటు చేసిన శిబిరంలో రెండు వందల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి 15 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయటానికి చేయాలని గుర్తించి మందులు అందించామని తెలిపారు. నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ తండాలలో యశోద ఆసుపత్రి లాంటి వైద్య బృందం వచ్చి ఉచితంగా లయన్స్ క్లబ్ ద్వారా అందించడం అభినందనీయమని తెలిపారు. తాను విద్య వైద్యానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తన గ్రామంలో ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన కిషన్ నాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ లకుమారపు మల్లయ్య , ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు, జెడ్ సి వనం శ్రీనివాసులు , చైర్మన్ నీల బుచ్చయ్య, కోచేర్మెన్ మాండం నారాయణ సింగ్ , డిసి గాజుల రాజేష్, పగిడిమర్రి శ్రీనివాస్, గోవిందు కొండయ్య, శ్రీనివాస్ గుడిపల్లి టీచర్, శివకృష్ణ, ఆప్తమలిస్ట్ హరి,వీఆర్వో శ్రీధర్, లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతుల పోరాటం బీబీపేటలో పోలీస్ స్టేషన్‌లో టోకెన్ల పంపిణీ

**కామారెడ్డి,సెప్టెంబరు13 నీలగిరి వార్త**

కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట శనివారం యూరియా కోసం రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వందల మంది రైతులు ఒకేసారి పంపిణీ కేంద్రానికి వచ్చారు. వారిని పోలీసులు అదుపు చేయలేకపోయారు. ఒక దశలో పోలీసులపైనా అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. పోలీసుల సమక్షంలో టోకెన్లు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ వద్ద 930 యూరియా బస్తాలను రైతులకు అందించారు. పోలీస్ స్టేషన్ వద్ద టోకెన్లు తీసుకునే సమయంలో మల్కాపూర్‌కు చెందిన రైతు అంబల్ల చిన్నరేకయ్య ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆందోళన నెలకొంది. ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఆయన కోలుకున్నట్లు– స్థానికులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రప్పించి టోకెన్లు ఇవ్వడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తాము పోలీస్ స్టేషన్‌కు రప్పించామని పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంటలోని రైతు వేదిక వద్ద వర్షంలో సైతం అన్నదాతలు బారులు తీరారు. చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. తిండీతిప్పలు మాని యూరియా కోసం వస్తే.. ఒకే బస్తా ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్ బిజెపి అధ్యక్షుడు రామ్ డిమాండ్

**హైదరాబాద్,సెప్టెంబరు13 నీలగిరి వార్త**

యుపిఎస్‌సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు.

## రోడ్డుపై నాట్లు వేస్తున్న శివాజీ నగర్ కాలనీవాసులు

### రోడ్లు లేక నాట్లు వేసి నిరసన తెలిపిన శివాజీ నగర్ కాలనీవాసులు
### దుర్గంధం బురదతో అవస్థలు పడుతున్న కాలనీవాసులు

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని శివాజీ నగర్ కాలనీ రోడ్లు బురదమయంగా మారాయి. దీంతో కాలనీవాసులు విసుగుచెంది శనివారం సాయంత్రం రోడ్డుపై నాట్లు వేసి నిరసనను వ్యక్తం చేశారు. అసలే వర్షాకాలం ఆపై వరద నీరు బురద నీరుగా మారి పాదాచరులు సైతం నడవలేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పలుమార్లు మునిసిపల్ అధికారులకు తెలియజేసినప్పటికీ బురద రోడ్లను బాగుపరచక పోగా నిర్లక్ష్యానికి గురయ్యాయని తెలిపారు. వందలాదిమంది ఈ దారి గుండా నడుస్తున్నప్పటికీ పరిష్కార మార్గం లేకపోవడంతో అక్కడి కాలనీ యువత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం కోసం ఏకంగా నాట్లు వేసి మా రోడ్లు బాగు చేయించండి మహాప్రభో అంటూ మొరపెట్టుకుంటున్నారు. దేవరకొండ పట్టణం డివిజన్ కేంద్రం మున్సిపాలిటీ అయినప్పటికీ ఇటువైపు ఎవరు కన్నెత్తి చూడడం లేదని వారు తెలిపారు.

## నీమాస్త్రం తో పురుగుల నివారణ నీమాస్త్రం ద్రావణంతో వరిలో ఆశించే పురుగులను నివారించవచ్చు

### సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 13**



మునగాల:నీమాస్త్రం తో పురుగుల నివారణ నీమాస్త్రం ద్రావణం తో వరిలో ఆశించే పురుగులను నివారించవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు. శనివారం మునగాల మండలం కృష్ణానగర్ లో తాను స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రలో భాగంగా బేతం రవీందర్ రెడ్డి ఇంటి వద్ద నీమాస్త్రం ద్రావణం తయారు చేయు విధానం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నీమాస్త్రం తయారీకి 100 లీటర్ల నీరు, 5 కిలోల వేప ఆకు, 5 లీటర్ల ఆవు మూత్రం, ఒక కిలో ఆవు పేడ ఒక డ్రమ్ లో కలపాలి. ఈ ద్రావణాన్ని కర్రతో బాగా కలపాలి. 24 గంటల పాటు మూత వేయాలి. తరువాత వడబోసి పంటపై నేరుగా పిచికారీ చేయాలి. ఈ ద్రావణం రసం పీల్చే పురుగులు, ఇతర చిన్న పురుగులు కాండం తొలిచె పురుగు, ఆకు చుట్టు పురుగులను నివారిస్తుందని తెలిపారు. మళ్ళీ వారం పది రోజులలో మరొకసారి పిచికారీ చేయాలన్నారు. ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు.ఈకార్యక్రమంలో రైతు బేతం మల్లారెడ్డి, పాల్గొన్నారు.

# సామాన్య మానవుడికి కష్టాలు

### యూరియా సంచి 500 కి విక్రస్తున్న గుత్తేదారులు

### పట్టించుకోని అధికారులు

### యూరియా రైతుకు అవసరం-దళారీకి ఆదాయం

### రైతు జేబుకు చిల్లు-దళారీ జేబులు పుల్లు

### రైతులను పట్టించుకోని రాజకీయ నాయకులు

**నీలగిరి వార్త పాలకీడు**





తెలంగాణాలో ఈ సారి రైతులు ముందుగానాట్లు వేయడానికి సమయాత్తం కావటం, ప్రకృతి కరుణించి దేశమంతటా వర్షాలు సమృద్ధిగా పడటం నదులు పొంగి పోర్లి డాములు నిండి సముద్రాల్లా తలపించటం, వెరసి రైతులు ముందుస్తుగా వరి నాట్లు పూర్తవటం జరిగింది. ప్రభుత్వం ముందు చూపు లేకపోవటమో, అధికారుల అలసత్వమో రైతులకు సకాలంలో యూరియా అందించటంలో ప్రభుత్వం కొంత ఆలస్యం చేయటంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.కేంద్రం నుండి వచ్చిన అర కోర యూరియాని ప్రభుత్వం సహకారసంఘాల ద్వారా వచ్చిన రైతులకు ఒకటి రెండు ఇస్తూ ఇంతవరకు నడిపించారు.గత 20రోజులనుండి తెలంగాణ అంతటా ఒక్కటే చర్చ, యూరియా దొరకటం లేదు అని రైతులు, మహిళలు, పిల్లలు, పిల్ల తల్లులు తో సహా సహకార సంఘాల వద్ద రాత్రి పూట వచ్చి, తెల్లవార జాము నే వచ్చి లైన్ లో నిలబడి యూరియా కోసం, తగవులా టలు, తన్నులాటలతో ఎంతో కొంత దొరికినకాడికి, మనిషికి ఒకటో, రెండో యూరియా కట్టలు దొరికినోళ్ళకి దొరికినయ్, దొరకనోళ్లకు దొరకలేదు, సోషల్ మీడియా లో ఎటుచుసిన యూరియా కి సంబందించిన వేడియోలు బాగా వైరల్ కావడం తో ప్రభుత్వం కేంద్రం తో మాట్లాడి యూరియా తెలంగాణకు అదనంగా 15000టన్నులు యూరియా ని తెపించటం జరిగింది.యూరియా ను ప్రజలందరికి అందుబాటులో ఉండాలనే సదు ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఫర్టిలైజర్స్ కి, మనగ్రోమోర్ సెంటర్ లకు అనుమతులు ఇవ్వటం జరిగింది. రైతుల నుండి డిమాండ్ అధికంగా ఉండటంతో ఫర్టిలైజర్స్, మనగ్రోమోర్ వాళ్ళు అధిక లాభర్జన ధ్యేయంగా ఒక్కో యూరియా కట్ట ను 450 నుండి 500రూపాయలకు అమ్ముతున్నారు. అంతేకాకుండా అమ్ముడు పోని గుళికలు, పైమందులు కొంటేనే ఇస్తాము అని లింకు పెట్టి రైతులను దోచుకొంటున్నారని రైతులు వాపోతున్నారు. ఈ వ్యవహారం అన్ని మండలాల్లో జరుగుతున్నదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మత్తనాల లింగయ్య మృతి బాధాకరం

### - కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 13**

మునగాల: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన మద్దనాల లింగయ్య మృతి బాధాకరమని కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమాధ ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు శనివారం జగన్నాథపురం గ్రామంలోని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లాకార్యదర్శి ఎలక నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీనాయకులు నల్లపాటి శ్రీనివాస్, జగన్నాథపురం గ్రామ మాజీ సర్పంచ్ నలామాద మల్సూర్, కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమరుల త్యాగాలు వృధా కానివ్వం

### -పోరాట యోధుల స్ఫూర్తితో బలమైన పోరాటాలు

### - అంతిమ యాత్రలో పాడే మోసిన రంగన్న

### -కన్నెగంటి రంగయ్యకు కన్నీటి వీడ్కోలు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 13**



పీడిత ప్రజల కోసం ఆనాడు చేసిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుల త్యాగాల వృధా కానీవ్వమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెకంటి రంగయ్యా అంతిమ యాత్ర శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని యాద్గారిపల్లి గ్రామంలో నిర్వహించారు. ముందుగా రంగయ్య పార్థిహదేహ%శీ% పై ఎర్ర జెండా కప్పారు. పాడే మోసి నివాళ్ళు అర్పించారు. నియోజక వర్గ వ్యాప్తంగా కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ భూస్వాములు, రాజాకార్లు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాటాలు సాగించాలని గుర్తు చేశారు. చిన్నప్పటినుండి ఎర్రజెండాకు ఆకర్షితులై ఎర్రజెండా చేపట్టిన ఉద్యమాలలో దళ కమాండర్ గా పనిచేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక చోట్ల జరిగిన పోరాటాలలో కన్నెకంటి రంగయ్య ప్రత్యక్షంగా పాల్గొని పేదల సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. అజ్ఞాతం, జైలు జీవితాలను గడిపి, ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని ప్రజల పక్షాన పోరాటాలు చేశారన్నారు. పెత్తందారులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తు చేశారు. నాటి ఉద్యమంలో రంగయ్య ధైర్య శాలీగా వ్యవహరించేవారని ప్రతి పోరాటంలో ఆయన ముందుండి నడిపేవారేని చెప్పారు. ఎర్రజెండా ద్వారానే సమ సమాజ స్థాపన జరుగుతుందని, ప్రపంచానికి ఎర్రజెండే ప్రత్యామ్యామని అన్నారు. రంగయ్య చూపిన మార్గంలో భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. రంగయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల పక్షాన పోరుబాట సాగించాలని అప్పుడే అమరులకు నిజమైన నివాళులు అని అన్నారు.

రంగయ్యకు పలువురులు నివాళులు కన్నెకంటి రంగయ్య మృతి పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు నివాళులు అర్పించారు. సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఫోన్లో సంతాపం ప్రకటించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, చౌగాని సీతారాములు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు సిపిఎం మండల కమిటీ సభ్యుడు బంధనకంటి ద్రోణాచారి, అయూబ్, ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయీద్, ఉదయ్, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, గుండు నరేందర్, లింగయ్య సిపిఎం నాయకులు దేశిరాం నాయక్, గోవర్ధన, రామచంద్ర, రమేష్, కరిమున్నిసా సంతాపం ప్రకటించారు.

## నాగరత్నమ్మ మృతి బాధాకరం

### బి.ఆర్.ఎస్.పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్

### మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 13**

మునగాల:మండల పరిధిలోనిగణపవరం గ్రామంలో మద్దూరి రామ్ రెడ్డి,మద్దూరి సత్యనారాయణరెడ్డి, తల్లి గారైన నాగరత్నమ్మ, మృతి చెందిన విషయం తెలుసుకున్న కోదాడ మాజీశాసనసభ్యులు, బి.ఆర్.ఎస్. పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ వారి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈకార్యక్రమంలో వారి వెంట బి.ఆర్.ఎస్.మునగాల మండలపార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, నాగిరెడ్డి, మరియు గ్రామశాఖ అధ్యక్షులు రామ్మోహన్ చారి, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మరియు బండారు ముత్తయ్య, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## ఆకుపాముల సొసైటీలో బారులు తీరిన రైతులు తెల్లవారుజామున రెండు గంటల నుంచే సీరియల్ లో రైతులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 13**

మునగాల: మండల పరిధిలోని రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ప్రతి సీజన్ కి 5 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే రావడంతో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.మండలపరిధిలోని శనివారం ఆకుపాముల సొసైటీ పరిధిలోతెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో యూరియా కోసం రైతులు సీరియల్, లో ఆధార్ కార్డులు తీసుకొని గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున మాత్రమే ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా తాము నాట్లు వేసి నెల రోజులు అవుతుందని యూరియా అందకపోవడంతో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



## నల్లగొండ లోరాంనగర్ పార్క్ లో నిర్వహించిన డాగ్ అడాప్షన్

### వ్యాక్సినేషన్,స్టెరిలైజేషన్ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

నల్లగొండ పట్టణంలోని రాంనగర్ పార్క్ లో నిర్వహించిన డాగ్ అడాప్షన్, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ కార్యక్రమాలతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి




## బోళ్ళవెంకటేష్ యాదవ్ దశదినకర్మకు హాజరైనపోచంపల్లి

### - ఎల్లగిరిప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన వెంకటేష్

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**



పది రోజుల క్రితం చౌటుప్పల మండలం ఎల్లగిరి ప్రాంతంలోరోడ్డు ప్రమాదంలో మరణించిన బోళ్ళవెంకటేష్ యాదవ్ దశదిన కర్మ పోచంపల్లిలోధనలక్ష్మిహాల్లో జరిగింది సంతాప సభలో పాల్గొన్న తెలంగాణ బ్రాహ్మణసంఘ సమాఖ్య అధ్యక్షులు పోచంపల్లి రమణారావు బోళ్ళ వెంకటేష్ యాదవ్ కుమారుడు బోళ్ళ లోకేష్ యాదవ్ నుకలిసి కార్యక్రమంలో పాల్గొని తన చిన్ననాటి మిత్రుని కోల్పోయానని బాధాతత్వ హృదయంతో వెంకటేష్ యాదవ్ ను స్మరించుకుంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇంకా ఇట్టి కార్యక్రమంలోజిబ్లక్ పల్లి మాజీ ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామి రిటైర్డ్ ఉపాధ్యాయులుచిక్క జనార్ధన్, ఏలే కృష్ణ, ప్రసాదం ప్రభాకర్, వారి సోదరులుబోళ్ళ నరసింహ యాదవ్, బోళ్ళశ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.

## తల్లిదండ్రుల సమావేశం

**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 13:**

మండల కేంద్రంలోనిసాంఘిక సంక్షేమశాఖబాలికలవసతి గృహంలో శనివారం విద్యార్థులతల్లిదండ్రుల సమావేశంహెచ్ డబ్ల్యు ఓ జి. లింగయ్య అధ్యక్షతనతో విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు వివరించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజ మార్గం

**రాజీపడే అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు**

**ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-13:**

రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నకేసుల క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు,




రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ స్నేహ శబరీష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ కె. లక్ష్మణ్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు. హనుమకొండలోని ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ హైదరాబాద్ నుండి హనుమకొండ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్దకు చేరుకోగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ తో జిల్లా కలెక్టర్ తో పాటు హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ పట్టాభి రామారావు, జస్టిస్ నిర్మలా గీతాంబ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ తూర్పు నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయం

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖామంత్రి కొండ సురేఖ**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గం సమగ్ర అభివృద్దే ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖామంత్రి కొండ సురేఖ అన్నారు.శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు డివిజన్లలో రూ.3 కోట్ల తో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.

ముందుగా వరంగల్ తూర్పులోని జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 21వ డివిజన్ ఎల్ బి నగర్ లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైన్స్ పనులకు, కాశిబుగ్గ లో రూ.150 లక్షలతో నిర్మించే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి, రూ 50 లక్షలతో నిర్మించే సిసి రోడ్ పనులకు, 26వ డివిజన్ గిర్మాజీపేట లో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లు, డ్రైన్స్ పనులకు మంత్రి శ్రీమతి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్లు మహ్మద్ ఫురా?న్, ఓని స్వర్ణలత భాస్కర్, బాల్నే సురేష్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ , బల్దియా ఈఈ సంతోష్ బాబు, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ భవన సముదాయ భవనాన్ని ప్రారంభించిన

**హైకోర్టు న్యాయమూర్తి అడ్మినిస్టేటివ్ జడ్జి జస్టిస్ కె లక్ష్మణ్**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, హైకోర్టు న్యాయమూర్తి అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్ ఉమ్మడి వరంగల్ జిల్లాకోర్టు లోని 10 కోర్టుల భవనం లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- వరంగల్ చైర్మన్స్ వి.బి.నిర్మలా గీతాంబ, పట్టాభి రామారావు, కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, హనుమకొండ జిల్లా కలెక్టర్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ మెంబర్లు, ఉమ్మడి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు కక్షిదారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, కక్షిదారులు కృషి చేయాలన్నారు. న్యాయమూర్తులు పాత సివిల్ కేసులపై దృష్టి సారించి, మధ్యవర్తిత్వం నిర్వహించి, కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బిల్డింగ్ ముందు మధ్యవర్తిత్వం ద్వారా జరిగే లాభాలు బ్యానర్ ను ఆవిష్కరించడం జరిగింది.




## చిర్రవూరి జీవితం ఆదర్శనీయం

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 13:**

మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య వర్ధంతి సందర్భంగా రైల్వే స్టేషన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య స్తూపం వద్ద 17 వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చిర్రవూరి లక్ష్మినర్సయ్య పాత్ర మరువలేనిది అని తెలిపారు. ధనిక కుటుంబంలో పుట్టి బుడుగు, బలహీన వర్గాల కోసం చివరి శ్వాస వరకు జీవించిన మహనీయుడు చిర్రవూరి లక్ష్మినర్సయ్య అని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఉరి తీసిన సమయంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే జైలు కు వెళ్లి శిక్ష అనుభవించారు అని పేర్కొన్నారు. జైల్ లో వుండి ఆనాడు ఖమ్మం టౌన్ లోని వార్డు మెంబర్ గా నామినేషన్ వేసి ఘన విజయం సాధించిన చరిత్ర ఆయనకు మాత్రమే దక్కింది అని కొనియాడారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ ఛైర్మన్ గా 35 సంవత్సరాలు సుదీర్ఘంగా నీతి, నిజాయితీ గా ప్రజా పరిపాలన అందించిన ఘనత సిపిఎం పార్టీ ఛైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య కే దక్కుతుంది అని తెలిపారు. %జూవీ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి గా పార్టీ ని ఈ జిల్లాలో అభివృద్ధి పరచడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం అని తెలిపారు . ఒకసారి ప్రజా ప్రతినిధి అయితే కోట్ల రూపాయలు సంపాదించి ఈ సమాజంలో 35 సంవత్సరాలు ఛైర్మన్ గా వుండి నిజాయితీగా పని చేసిన చిర్రవూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని తెలిపారు. నగరంలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి టౌన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ప్రజా పరిపాలన చేశారని తెలిపారు. ముందుచూపు తో ఆనాడే ఖమ్మంలో రహదారులు, డ్రైనేజీ లు, వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పించారు అని తెలిపారు. నేడు ఆయన చేసిన అభివృద్ధి నేటికీ ఖమ్మం నగరంలో కనపడుతుంది అని తెలిపారు. 40 సంవత్సరాలు ముందే త్రాగు నీరు కోసం దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్ ఆయన హయాంలో నిర్మాణం చేశారు అని నేటికీ దాని ద్వారానే ప్రజలకు తాగు నీరు అందుతుంది అని తెలిపారు. ఈరోజు ఖమ్మం అభివృద్ధి కి ఆనాటి సిపిఎం పార్టీ పరిపాలనా ప్రధాన కారణం అని తెలిపారు. రాబోయే కాలంలో చిర్రవూరి లక్ష్మినర్సయ్య ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనువాసురావు, మాదినేని రమేష్, జబ్బర్, దొంగల తిరుపతిరావు, %వా% నవీన్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, ఖయ్యాం, నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు




## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్రంలోని పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అటవీ పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని రంగురంగుల బ్రోచర్లలో వీడియోలో చూపెట్టారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని క్షేత్రస్థాయిలో చేసి చూపెడుతుందని ఈ సందర్భంగా మంత్రి సురేఖ తెలిపారు. ప్రతిపక్షాలు వాళ్ల రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ల కళ్ళకు కనిపించడం లేదని అన్నారు.ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలియజేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్యలు ఉన్న ప్రజలు నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు ప్రజలకు స్పష్టం చేశారు.



## మార్కాపురం వాసికి.రాజా రామ్మోహన్ రాయ్ సోషల్ఎం నో పవర్మెంట్ అవార్డు కు ఎంపిక

**ఈనెల 14 న అవార్డు అందుకోనన్న డాక్టర్ మహబూబ్ అలీ**

**మార్కాపురం సెప్టెంబర్ 13 నీలగిరి వార్త: ప్రతినిధి**



మార్కాపురం రాజా రామ్మోహన్ రాయ్ం.సోషల్ఎంపవర్మెంట్అవార్డులు 2025.ఈ అవార్డుకి ఎంపికైన ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ అలీ. కి వరించిన ఈ అవార్డు భారతదేశం లోనే అంతట 11 మందికి మాత్రమే వరించింది వీరిలో.డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని కూడా ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డు కలకత్తా నగరం పశ్చిమ బెంగాల్లో రాష్ట్రంలో.ఈనెల 14బి09బి2025 తేదీన.షేక్ మహబూబ్ వలి ని ఇవ్వనున్నారు.ఈ అవార్డు డాక్టర్ షేక్ మహబూబ్ వలి ది 101 వ అవార్డు. గత కొన్ని రోజుల ముందు లండన్ బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డులో మహబూబ్ వలి పేరును నమోదు




చేయడం జరిగినది 100 అవార్డులు అందుకోవడం.సందర్భంగా.ఇంతవరకు షేక్ మహబూబ్ వలి అనే రంగాల్లో వందకు పైగా అవార్డులు సర్టిఫికెట్లు మరియు మెడలు పొందడం జరిగినది డాక్టర్ షేక్ %శ్రీ% మహబూబ్ వలి పేరు మీద నాలుగు ప్రపంచ రికార్డులు నమోదు అయి ఉన్నాయి. ఇది ఎంతో గర్వకారణం అని పలువురు వక్తలు. మన మార్కాపురం మన మార్కాపురం వ్యక్తికి రావడం మన ఊరికి మన జిల్లాకు ఎంతో పేరు వచ్చిందని అన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఈ రోజు సాయంకాలం తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన జస్టిస్ లక్ష్మణ్ కి ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న , కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు. ప్రధానార్చకులు భద్రకాళి శేషులు మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ కె. లక్ష్మణ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి వెంట హనుమకొండ జిల్లా న్యాయమూర్తి శ్రీ పట్టాభిరామారావు, వరంగల్ జిల్లా న్యాయమూర్తి శ్రీమతి నిర్మలు గీతాంబ తదితరులున్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పాడేరు రాజకీయ చదరంగం దూసుకుపోతున్న టిడిపి డీలపడిన వైసిపి, ఇతర పార్టీలు

అల్లూరి జిల్లా నీలగిరి వార్త బ్యూరో









పాడేరు ఇది గిరిజనులు ప్రాబాల్యం ఉన్న ప్రాంతం ఒకనప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కంచుకోటగా ఉన్న ప్రాంతం 2014 ఎన్నికల్లో గిడ్డి ఈశ్వరి వైసిపి జెండా ఎగిరేసి వైసిపి కంచుకోటగా మలుచుకున్న నియోజకవర్గం పాడేరు. అప్పటి పరిస్థితులు అదృశ్య గిడ్డి ఈశ్వరి వైసీపీ నుండి గెలుపొంది 2014లో అధికారంలో వచ్చిన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని నేటి వరకు తెలుగుదేశం లోనే కొనసాగుతున్నారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వైసిపి నుండి గెలుపొందారు. అలాగే 2024 ఎన్నికల్లో మత్స్యరాస విశ్వేశ్వర రాజు వైసీపీ నుండి గెలుపొంది అసెంబ్లీలో అధ్యక్ష అనే భాగ్యత కూడా దూరమయ్యారు. పాడేరు నియోజకవర్గం లో ఎప్పుడు రాష్ట్రంలో ఓ పార్టీ అధికారంలో ఉంటే మరో పార్టీ నాయకులు ఈ నియోజకవర్గంలో గెలవడం అభివృద్ధికి నోచుకోకుండా పోవడం అనేది జరుగుతుందని నియోజకవర్గ ప్రజలు బహిరంగానే మాట్లాడుకుంటున్న పరిస్థితి లేకపోలేదు.ఇప్పుడు పాడేరు నియోజకవర్గం రాజకీయాలు ఆసక్తికరంగా మారింది. 2024 ఎన్నికల్లో తెదేపా కూటమి నుండి గిడ్డి ఈశ్వరి వైసిపి నుండి మత్స్యరాస విశ్వేశ్వరరాజు, కాంగ్రెస్ నుండి శతక బుల్లిబాబు, తదితర పార్టీల నుండి పలువురు పోటీ చేయగా మత్స్యరాస విశ్వేశ్వర రాజు వైసీపీ నుండి 60 వేల పైచిలుకు ఓట్లతో కూటమి పార్టీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి పై గెలుపొంది ఎమ్మెల్యేగా నిలిచారు అయితే రాష్ట్రంలో కూటమి పార్టీ అధికారంలో రావడంతో రాష్ట్ర రాజకీయాల చరిత్రలోనే తెదేపా జనసేన బిజెపి కూటమి 164 సీట్లు కైవాసం చేసుకుని అధికారం చేపట్టింది వైసిపి పార్టీ 11 సీట్లతో కుదేలైపోయింది. కనీసం ప్రతిపక్షం కూడా లేకుండా పోవడంతో అసెంబ్లీకి వెళ్లకూడదని వైసీపీ అధినేత ఆదేశాలతో ఆ పార్టీ ఎమ్మెల్యేలకు అధ్యక్ష అనే అవకాశం లేకుండా పోయింది. దీంతో పాడేరు నియోజకవర్గంలో గెలుపొందిన మత్స్యరాస విశ్వేశ్వర రాజు అసెంబ్లీకి వెళ్లకుండా ఉండడంతో పాడేరు నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించే పరిస్థితి నేడు లేకుండా పోయింది. దీంతో నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని మేదవి వర్గాలు ప్రజలు చెప్పుకుంటున్నారు. అయితే కూటమి పార్టీ నాయకులు తెదేపా పార్టీ నుండి గిడ్డి ఈశ్వరి తప్ప మరి ఎవరు నియోజకవర్గం అభివృద్ధి వైపు ప్రజల బాగోగుల కోసం పట్టించుకునే పరిస్థితి లేదని మొన్నటి వరకు గ్రూపు రాజకీయాలతో సతమతమవుతూ ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన పరిస్థితుల్లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాడేరు రాకతో తెలుగుదేశం పార్టీ లో గ్రూపు రాజకీయాలు కొంచెం సద్దుమణిగింది. దీంతో ఇన్చార్జిగా వ్యవహారాలు కొనసాగిస్తున్న గిడ్డి ఈశ్వరి పార్టీ బలోపేతంతో పాటు ప్రజలను మమేకం చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారు. మరోవైపు వైసిపి రూపు రాజకీయాలతో డీలపడుతూ నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తలను అయోమయం స్థితికి తీసుకువెళ్లిపోతున్న పరిస్థితి లేకపోలేదు అలాగే కాంగ్రెస్ పార్టీ నుండి అధికార పార్టీ మంచి చెడులను ప్రశ్నించేటటువంటి పరిస్థితి కూడా పాడేరు నియోజకవర్గంలో లేకుండా పోయింది మరోవైపు సిపిఎం సిపిఐ డిఎస్పి తదితర పార్టీల నాయకులు ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజలను ఎంతో కొంత మేలు చేస్తున్న పరిస్థితి నెలకొంటుంది. రానున్న స్థానిక ఎలక్షన్లో ఎవరి వైపు మొగ్గు చూపిస్తుందో ఎన్ని కాలవరకూ వేచి చూడాల్సిందే.ఇలా పాడేరు నియోజకవర్గంలో రాజకీయ చదరంగం ఉంది.

# కూటమి ప్రభుత్వం కార్మికులు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కూటమి ప్రభుత్వం బిల్డింగ్ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని సెప్టెంబర్ 15న చలో విజయవాడ లేబర్ కమీషనర్ ఆఫీస్ ముట్టడి జయప్రదం చేయండి.బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్‌బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న జరుగుతున్న లేబర్ కమీషనర్ ఆఫీస్ ముట్టడిలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తూర్పుగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందర్ బాబు పిలుపు ఇచ్చారు. బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్‌బోర్డు నుండి అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలను గత వైసీపీ ప్రభుత్వం ఆపేసి భవన నిర్మాణ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని గత ఎన్నికలకు ముందు కూటమి నాయకులు వైసీపీ భవన నిర్మాణ కార్మికులకు చేసిన అన్యాయాన్ని సరిచేస్తామని, తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్‌బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీనిచ్చారన్నారు. ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాట్కై సంవత్సరంన్నర పూర్తవుతున్నా నేటికీ సంక్షేమ పథకాలు అమలు చేయలేదనిదేశంలోని అన్ని రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు ఆయా రాష్ట్రాల వెల్ఫేర్ బోర్డుల ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయి అన్నారు.తమిళనాడు రాష్ట్రంలో ప్రమాదశాత్తు చనిపోయిన భవన నిర్మాణ కార్మికునికి రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్‌బోర్డు ద్వారా రూ. 10 లక్షలు నష్ట పరిహారం చెల్లిస్తున్నారు. కర్నాటక రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో పిల్లల చదువులకు స్కాలర్‌షిప్పులు అందిస్తున్నారు. హర్యానా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్‌బోర్డు నుంచి కార్మికుల కుటుంబాల్లో మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణనిచ్చి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నారు. కేరళ రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్‌బోర్డు నిధులు కార్మికుల సంక్షేమ పథకాలకు సరిపోక రాష్ట్ర ప్రభుత్వమే గ్యారంటీ ఉండి వివిధ బ్యాంకుల నుండి అప్పులు ఇప్పించి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 3 వేల కోట్లు నిధులు ఉండి ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయడం లేదని ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానం నేటికీ అచరణలో అమలు చేయకుండా నిర్మాణ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంన్ని నిరసిస్తూ కార్మికులందరూ చలో విజయవాడకు తరలిరావాలన్నారు

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు మైగాపుల నాగేశ్వరరావు నాయకులు మాణిక్ రెడ్డి బాబు ఎం. అప్పారావు ఎం రామకృష్ణ నందం కొండబాబు నాయకత్వంలో కొవ్వూరు పట్టణంలో శనివారంవిస్తృత ప్రచారం నిర్వహించారు.




# ఆర్టీవో ఏపీకే ఇన్స్టాల్ చేయొద్దు ముల్కనూర్ ఎస్సై రాజు

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి

సెప్టెంబర్ 13 శనివారం)



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ప్రజల గురించి ఆర్టీవో ఏపీకే ఆప్ తో వాట్సాప్ గ్రూప్ లో కొత్త నెంబర్లతో ఫోన్ చేస్తూ సామాన్య ప్రజలనుమోసం చేస్తున్నారని కావున ఆర్టీవో ఏపీకే వాట్సాప్ గ్రూపును ఎట్టి పరిస్థితుల్లో ఇన్స్టాల్ చేయొద్దని దాని వలన వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్లకు అందుతాయని ఈ విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా తెలిపారు

# ఘనంగా ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాయింట్ ట్రైనియల్ కాన్ఫరెన్స్

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 13):

ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ రెండో జాయింట్ ట్రైనియల్ కాన్ఫరెన్స్ అల్కపురి లోని హోటల్ స్వాగత్ గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ సర్కిళ్ల సెక్రటరీలు వెంకన్న, శివ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ దిలీప్ సాహా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో బ్యాంకింగ్ రంగంలో ప్రస్తుత పరిస్థితులు, ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, సికింద్రాబాద్ సర్కిళ్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఆలయ ప్రాంగణంలోని దుర్గాదేవి విగ్రహా ప్రతిష్టించేందుకు అనుమతి కోరిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో ఈ నెల 22 నుండి వచ్చే నెల 02 తేది వరకు ఎంతో వైభవంగా నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలోని మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అనుమతి కోరారు. ప్రతి ఏడాది లక్షలాదిమంది భక్తులు వేయి స్తంభాల ఆలయంలోనే అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి విగ్రహన్ని ప్రతిష్టచడంతో పాటు ప్రత్యేకంగా రాత్రి 9 గంటల వరకు దర్శనాలకు అదనపు సమయాన్ని కల్పించాలని పురావస్తు శాఖ అధికారులను ఎంపీ కోరారు. ఈ మేరకు ఎంపీ డా. కడియం కావ్య అభ్యర్ధన పట్ల వెంటనే స్పందించిన పురావస్తు శాఖ అధికారులు, ఈ ఏడాది ముందస్తుగానే అనుమతులు ఇచ్చారు. ఈ అనుమతితో భక్తులు సౌకర్యంగా దర్శనం చేసుకుంటూ, పూజా కార్యక్రమాల్లో పాల్గొనగలరని ఎంపీ కోరారు.

# కలెక్టర్ ను కలిసిన ఆర్డీవో

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తూర్పుగోదావరి జిల్లా నూతన కలెక్టర్ గా కీర్తి చేకూరి శనివారం తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా నూతన కలెక్టర్ కీర్తి చేకూరిని రాజమండ్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చం అందజేశారు

# డేర్ కళాశాలలో రోబోటిక్స్, ఇంటెలిజెంట్ ప్రాసెస్ ఆటోమేషన్" పై సెమినార్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 13 :

దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో "ఏఐ, రోబోటిక్స్, ఇంటెలిజెంట్ ప్రాసెస్ ఆటోమేషన్" అంశంపై శనివారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఏఐ నిపుణుడు బి. సతీష్ కుమార్ ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు ప్రసంగించారు. తాజా సాంకేతిక పరిణామాలు, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత, రాబోయే కాలంలో రోబోటిక్స్ మరియు ఆటోమేషన్ రంగాలు తీసుకురాబోయే అవకాశాలపై ఆయన విద్యార్థులకు విపులంగా వివరణ ఇచ్చారు. పరిశ్రమల్లో, విద్యారంగంలో, ఆరోగ్యరంగంలో, వ్యాపారాల్లో ఏఐ ఎలా ప్రభావం చూపుతోందో వివరించి, విద్యార్థులు ఈ రంగంలో ప్రావీణ్యం సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు నిత్యం కొత్త విషయాలపై అవగాహన కలిగించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించటం మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్ సాంకేతికతలలో విజయం సాధించడానికి ఇలాంటి సెమినార్లు ఎంతో దోహదపడతాయి" అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైతన్య గారు, విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, నవీన్, పుల్లయతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ కేసుల పరిష్కారం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

రాజీమార్గం ద్వారా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడంలో లోక్ అదాలత్ వేదికగా నిలుస్తుంది అని 9 అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ అన్నారు రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థల ఆదేశాల మేరకు శనివారం కొవ్వూరు కోర్టు ప్రాంగణం నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. పెండింగు మరియు ప్రీ లిటికేషన్ కేసులు పరిష్కారం కొరకు 3 బెంచిలను ఏర్పాటు చేసి పెండింగ్ కేసులను పరిష్కరించారు.రాష్ట్ర మరియు జిల్లా న్యా య సేవాధికార సంస్తల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తం గా జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మండల న్యా య సేవ సంస్థ అద్వర్యం లో శనివారం కోర్ట్ ల ప్రాంగణం లో పెండింగ్ మరియు ప్రీ లిటిగేషన్ కేసుల పరిస్కర నిమిత్తం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు .ఈ జాతీయ లోక్ అదాలత్ 3 బెంచ్ లను ఏర్పాటు చేసారు .ప్రీ లిటిగేషన్ కేసులపరిష్కర నిమిత్తం మొదటి బెంచ్ కు సంస్థ చైర్మన్ 9 వ అదనపుజిల్లా జడ్జి ఎం .అనురాధ న్యాయవాది సభ్యునిగా వై.చలపతి .వ్యవ హిరించారు .అదే విధం గా సివిల్ కేసులపరిస్కర నిమిత్తం ఏర్పాటు చేసిన 2వ బెంచ్ కు సీనియర్ సివిల్ జడ్జి జి. వి .ఎల్ .సరస్వతి .న్యా యవాది సభ్యుని గా ఎం .గోపి .సివిల్ మరియు క్రిమినల్ కేసులనిమిత్తం ఏర్పాటు చేసిన 3 వ బెంచ్ కు కే .నాగ లక్ష్మి .న్యాయ వాది సభ్యుని గా కే .బ్రహ్మ య్య వ్యహరించారు . సివిల్ కేసులు 29 ఎక్సెంజ్ కేసులు 12 క్రిమినల్ కేసులు 45 రాజీ అయ్యాయి 1,93,18,411 రూపాయలు రాజిఅయ్యాయి బార్ ప్రెసిడెంట్ న్యా య వాదులు పోలీస్ లు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు .



# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి

తాళ్లపూడి నీలగిరి వార్త ప్రతినిధి

వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం తాళ్లపూడి పోలీస్ స్టేషన్ ను కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ తనిఖీ చేశారు. డీఎస్పీ కి ఎస్సై రామకృష్ణ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం డిఎస్పి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి పెండింగ్ కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ దేవకుమార్ మాట్లాడుతూ తాళ్లపూడి మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ సమస్య ఉందని ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ వాడకంలో లేదని ఈ రెండు విషయాలపై డివిజన్ అధికారి ఆర్డిఓ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని ఎస్సై రామకృష్ణ అందర్నీ కలుపుకొని పనిచేస్తున్నారని తాళ్లపూడి స్టేషన్లో సిబ్బంది కొరత ఉందని ఉన్నతాధికారుల దృష్టిలో పెడతామని సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీస్ స్టేషన్ కి ప్రత్యేక డ్రోన్ లను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. డిఎస్పీ తో పాటు రూరల్ సి.ఐ విజయబాబు ఎస్సై రామకృష్ణ, ట్రైనీ ఎస్సై ఆదిత్య సిబ్బంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నేడు పాడేరు సినీ హీరో డాక్టర్ సుమన్ రాక

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి



రుద్రమ దేవి సెల్ఫ్ డిపెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక తలారిసింగ్ ప్రభుత్వ సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున మెగా కరాటే బెల్ట్ టెస్ట్ కార్యక్రమానికి గాను ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు నిర్వాహకులు సాగిని రాజేశ్వరరావు (బ్లాక్ బెల్ట్ 4 వ డాన్) విలేఖర్లకు తెలిపారు. కావున తలార్సింగి ప్రభుత్వం పాఠశాల క్రీడా మైదానంలో జరుగు కరాటే పోటీల్లో పాల్గొన దాల్చిన వారు హాజరు కావాలని ఆయన కోరారు.

# టెట్ తీర్పుపై రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించాలి

## స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ

## రాష్ట్రం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పర్మినెంట్ మెంబర్

## రాష్ట్ర అధ్యక్షులు భీమనాథుని రవి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల వేములవాడ లో జిల్లా కౌన్సిల్ సమావేశం మరియు జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది జిల్లా నూతన అధ్యక్షులుగా రేవోజు సదానందం నూతన ప్రధాన కార్యదర్శిగా మొగిలి లక్ష్మణ్ ఆర్థిక కార్యదర్శిగా బొగ్గారపు నవీన్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర అధ్యక్షులు భీమనాథుని రవి మాట్లాడుతూ టెట్ అర్హత లేని అందరు ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు రెండేళ్లలోపు దానిని పొందాలని సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించింది. వారు అలా చేయడంలో విఫలమైతే వారు టెర్మినల్ బెనిఫిట్‌లతో తప్పనిసరి పదవీ విరమణను ఎదుర్కొంటారు 2011 కి ముందు నియమించబడిన 70 వేల మందికి పైగా ఉపాధ్యాయులపై ఈ తీర్పు ప్రభావం చూపిందని ఈ తీర్పు పై ప్రభుత్వం చర్య తీసుకోవాలని 2011 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ ప్రభుత్వాన్ని కోరింది ఈ తీర్పు ప్రస్తుత రూపంలో అమలు చేయబడితే సామూహిక తప్పనిసరి పదవీ విరమణలకు కారణమవుతుందని తెలంగాణ అంతటా పాఠశాలలు ఉపాధ్యాయుల కొరతకు కారణమవుతాయని రవి అన్నారు కొత్త నియామకాలకు మాత్రమే కనీస అర్హతలను నియంత్రించే సెక్షన్ 23 కింద ఉచిత మరియు తప్పనిసరి విద్యకు పిల్లల హక్కు చట్టం 2009 ఆధారంగా సమీక్ష పిటిషన్ దాఖలు చేయబడుతుంది ఇది ఇప్పటికే సేవలో ఉన్న ఉపాధ్యాయుల తప్పనిసరి పదవీ విరమణకు కారణం కాదు టెట్ ని ప్రవేశపెట్టిన ఆగస్టు 23 2010న ఎన్సిటీఈ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఆ తేదీకి ముందు నియమించబడిన ఉపాధ్యాయులకు దాని నిబంధనలు వర్తించవు టెట్ యొక్క మునుపు అమలు సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రాష్ట్ర బాధ్యులు రవీందర్ రెడ్డి యాదగిరి పిఆర్సీ కమిటీ సభ్యులు కందుకూరి దయానంద్ అసోసియేట్ అధ్యక్షులు అరుకుటి మల్లేశం రాష్ట్ర బాధ్యులు చాట్ల మల్లేశం అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు అన్ని మండలాల నుండి జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.






# రాజన్న టెంపుల్ పై ప్రత్యేక కథనం

**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ అభివృద్ధికి అడుగులు**

**వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ వీటీడీఏ ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం**

**సులభ దర్శనం మెరుగైన వసతులు ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక తో కృషి**

**మొదటి దశలో 111 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ పనులు**

**35.25 కోట్లతో అన్నదానసత్ర భవనం. నిర్మాణ పనులు ప్రారంభం**

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తో 47.86 కోట్లతో 80 ఫీట్ల ఆలయ రోడ్డు విస్తరణ పనులు**

**సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు**

**2027 నాటికి ఆలయ అన్ని దశల పనులు పూర్తి చేయడమే లక్ష్యం**

**వేములవాడలో తీరనున్న ట్రాఫిక్ సమస్య భక్తులకు అందుబాటులోకి రానున్న అన్ని వసతులు**

**జిల్లా కలెక్టర్ వీటీడీఏ వైస్ చైర్మన్ సందీప్ కుమార్ ఝా**

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం మెరుగైన వసతులు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ వీటీడీఏ ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ అన్నదాన సత్రం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూల వాగు నుంచి ప్రధాన ఆలయం వరకు బ్రిడ్జి, రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది.

వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏకపక్షంగా కాకుండా విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం, పండితులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయ నిర్మాణ డిజైన్ల ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.

### మార్గం.. సుగమం..

వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం వరకు ఇప్పుడు ఉన్న 40 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు వి.టి.డి.ఏ. వైస్ చైర్మన్ %డ% కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గార్ల ప్రత్యేక చొరవ తో రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు అందజేసిన తరువాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మూల వాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. రూ. 6 కోట్ల 56 లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.

### ఆకర్షణీయంగా మహా మండపం, గోపురాలు

మొదటి దశలోనే 111 కోట్ల రూపాయల వ్యయంతో మహా మండపం, నిత్య కల్యాణ మండపం, ధర్మ గుండం పునరుద్ధరణ, కొత్త రాజ గోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం విశాల ప్రాకారాలు, ప్రత్యేక క్యూ లైన్లు కూడా సిద్ధమవుతున్నాయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, (బ్యూటిఫికేషన్), మల్టీ లెవెల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్సులు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఆలయం వద్ద రూ. 25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కానున్నది.

### ఒకేసారి వెయ్యిమంది భోజనం చేసేలా..

రూ. 35.25 కోట్లతో అన్న దానసత్ర భవనం నిర్మాణం జరుగుతోంది. ఒకే సారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయిటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం, ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.

### కొత్త నిర్మాణాలకు ..

వేములవాడలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్ట్ కింద ?150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ ?3.40 కోట్లతో భూసేకరణ, కంపౌండ్ వాల్ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.





### భీమేశ్వర ఆలయంలో పనులు..

శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ. 10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ. 12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ. 3 కోట్ల 44 లక్షలతో కల్యాణ మండపం హెూమ వ్రత మండపం షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు సీసీ ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి.

### రాజన్న కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు. కోడెల సంరక్షణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గోశాలలో సీ.సీ ఫ్లోరింగ్ షెడ్లు నిర్మింపజేశారు. ఇతర పారిశుద్ధ్య పనులు నిత్యం చేయిస్తున్నారు. ఇప్పటిదాకా చిన్న సన్నకారు రైతులకు మొత్తం 2 వేల కోడెలను పంపిణీ చేయించారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పశు వైద్య సిబ్బందిని నియమించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గోశాలలోని జీవాలకు పచ్చగడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చగడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించడం జరిగింది. జీవాలకు నిత్యం పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది.

### ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ

వేములవాడ ఆలయ అభివృద్ధి పై మంతులు డి. శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ కొండా సురేఖ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ వీటీడీఏ వైస్ చైర్మెన్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తరచూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. రహదారులు, డ్రైనేజీ, భూసేకరణ, భద్రతా చర్యలపై ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ పట్టణం శ్రీ రాజరాజేశ్వర ఆలయం అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా అవతరించనుంది. ఆలయ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు

### వేములవాడను టెంపుల్ సిటీగా మార్చడమే లక్ష్యం

### ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే

ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక వేములవాడ ను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నది. శృంగేరి పీఠాధిపతులు వాస్తు పండితులు ప్రముఖుల సలహాలు సూచనలు మేరకు రాజన్న ఆలయాన్ని విస్తరిస్తున్నాము భక్తులకు సులభంగా వేగంగా దర్శనం కల్పిస్తం ఆలయ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు

### ప్రణాళిక ప్రకారం పనులు..

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వీటీడీఏ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి ప్రభుత్వ లక్ష్యం ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళు న్నాముఅని సందీప్ కుమార్ ఝా వీటీడీఏ వైస్ చైర్మెన్ జిల్లా కలెక్టర్ ఆలయ విస్తరణ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తున్న వేములవాడ ప్రజలకు ధన్యవాదాలు అని తెలిపారు.

# భీమేశ్వరాలయనికి వచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి

## - ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయనికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకో వలసిన జాగ్రత్తలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేసిన ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు

అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్స్ విఐపి దర్శనం కోడె మొక్కుల దర్శనం వీఐపీ రోడ్డు పార్కింగ్ స్థలాలు భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు ఈఈ రాజేష్ డీఈ మైపాల్ రెడ్డి ఏఈఓ శ్రావణ్ కుమార్ ఏఈ నాగరాజ్ ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో ఉచిత గుండె లివర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

నీలాగిరి వేములవాడ వార్త ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రముఖ ఎస్ఆర్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ జైడస్ మెడికల్ కంపెనీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గుండె లివర్ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పట్టణం సహా పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి తరలివచ్చారు శిబిరంలో దాదాపు 200 కి పైగా పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు ముఖ్యంగా గుండె లివర్ సంబంధిత సమస్యలపై ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి, తగిన డాక్టర్‌ల పర్యవేక్షణలో సలహాలు సూచనలు అందించారు సాధారణ ఆరోగ్య సమస్యలపై మందులు ఆహార సూచనలు హాస్పిటల్ సిబ్బంది ద్వారా వివరించ బడ్డాయి తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన నిపుణుల వద్దకు పంపించేందుకు మార్గనిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ గత కొన్నేళు గా పట్టణ ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందించేందుకు నిరంతరంగా ప్రయత్నిస్తున్నాము మెడికవర్ హాస్పిటల్ జైడస్ మెడికల్ కంపెనీ తో భాగస్వామ్యంగా నిర్వహిస్తున్న ఈ శిబిరాలకు ప్రజల నుండి ఎప్పుడూ మంచి స్పందన వస్తుంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలు వారి ఆరోగ్యంపై అవగాహన పొందడం హర్షణీయం," అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి తోడ్పడిన మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ మరియు జైడస్ మెడికల్ కంపెనీ యాజమాన్యానికి హాస్పిటల్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బీసీ సాధికారిత సంఘం బలోపేతం

## అక్టోబర్ మాసంలో అన్ని జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో సభ్యత్వ నమోదు ప్రారంభం

## ఉత్తర తెలంగాణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారక సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన కులగణన సర్వేలో బీసీలు 56.3 శాతం ఉన్నారని అధికారికంగా తేల్చినందున బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఉద్యమ సాధనకై బీసీ సంఘాలు ఈ నెల చివరి వరకు గ్రామ స్థాయిలో బీసీ సాధికారిత సంఘం పక్షాన కమిటీలను ఏర్పాటు పూర్తి చేసి అక్టోబర్ మాసంలో గ్రామ మండల డివిజన్ జిల్లా స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగునని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు మొదటి విడుతలో నియోజక వర్గానికి 1000 చొప్పున ఉత్తర తెలంగాణ జిల్లా రెండవ విడతలో 50 వేలు మూడో విడుతలో మరో 50 వేల సభ్యత్వాలను నమోదు చేయించబడునని నరేందర్ అన్నారు ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటుగా రాష్ట్రంలో బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుచుండేనని నరేందర్ అన్నారు అంతే కాకుండా గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు చేసిన 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఏటా మహాత్మా జ్యోతిబాపులే బీసీ విదేశీ విద్యా నిధి పథకం బీసీ కోటాను పెంచుతామని రాజీవ్ యువవికాసం పథకం అమలు విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ బకాయిల నిధులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీలను సాధించు కొనుటకై సభ్యత్వ నమోదు గ్రామ కమిటీల ఏర్పాటు అనివార్యమని నరేందర్ అన్నారు అంతే కాకుండా చట్ట సభల్లో బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని కోరుతూ చేయు బీసీ ఉద్యమ సాధనకై గ్రామ స్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు బీసీ సభ్యత్వ నమోదు బీసీ కమిటీలు పటిష్టవంతంగా ఉండుటకు గాను ఇట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుచుండేనని నరేందర్ అన్నారు




# వేములవాడ తిప్పపూర్ లో ఆదివారం (నేటి) కోడెల పంపిణీ రద్దు

## జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలలో ఆదివారం కోడెల పంపిణీ కార్యక్రమాన్ని అనివార్య కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు రాజన్న కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులందరూ గమనించాలని సూచించారు కోడెల పంపిణీ మళ్లీ తదుపరి తేదీ ఎప్పుడు పంపిణి చేస్తామనే విషయం ప్రకటిస్తామని ఈ ప్రకటన లో స్పష్టం చేశారు



# పంటకాలువలో చని పోయిన కోళ్ళు

## భరించలేని దుర్గంధం

## పౌల్ట్రీ యజమానులపై చర్యలు తీసుకోవాలి

**దేవరాపల్లి/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి, మండలంలోని మారేపల్లి శివారు చేనులపాలెం సమీపంలో రైవాడ కాలువలోను, చెరువు ల్లోను పౌల్ట్రీ యజమానులు చనిపోయిన వందలాది కోళ్ళను రాత్రి సమయంలో వేసి వెళ్ళిపోయారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం కోళ్లు కుప్పలు తెప్పలుగా పడి ఉన్న కాలువ, చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వెంకన్న విలేకరులతో మాట్లాడారు. పంటపోలాలు మధ్యలో ఉన్న కాలువలోను చెరువులో చనిపోయిన కోళ్ళను తీసుకువచ్చి వేయడం వలన చుట్టు ప్రక్కల కళ్ళాలు వారు పోలాలు వెంట వెళ్లే వచ్చేటప్పుడు దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇది ప్రజలు ప్రాణాలకు తీవ్ర ప్రమాదమని తెలిపారు. గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందనన్నారు. ఇప్పటికే పెంపుడు చేపలు చెరువుల్లో చికెన్, పశుమాంసం కుళ్ళిన వ్యర్థాలను వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు పౌల్ట్రీ యజమానులు బరితెగించి ఇటువంటి ఘాతుకానికి పూనుకున్నారని తెలిపారు. వెంటనే సంబంధించిన అధికారులు చోరవ తీసుకోని వెంటనే చనిపోయిన కోళ్ళ వ్యర్థాలను తోలగించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని వెంకన్న డిమాండ్ చేశారు.



# ఎరువుల కోసం రైతన్నల పరుగులు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండల కేంద్రంలో గల రైతు సేవ కేంద్రానికి ఎరువులు స్టాక్ వచ్చిందని తెలుసుకొని రైతన్నలు పరుగులు తీశారు. శనివారం ఉదయం 6 గంటల నుండి రైతులు క్యూ కట్టారు. అనంతరం కార్యాలయం తెరుచుకోగా రైతులు తోపులాట ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ సిబ్బంది, మహిళా పోలీస్ రైతులను లైను పెట్టించి ఎరువులను పంపిణీ చేశారు. ఏడది మండలంలో వరి సాగు గణనీయంగా పెరగడంతో పాటు ఎరువులు సకాలంలో దొరకక రైతన్నలు ఎరువుల కోసం పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులందరికీ సకాలంలో ఎరువులు అందించడం జరుగుతుందని రైతులు ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని వ్యవసాయ శాఖ అధికారిని కృష్ణవేణి తెలిపారు.



# దసరా కు ముస్తాబవుతున్న మహిషాసుర మర్దిని

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం పాత బస్టాండు ఆవరణలో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నెలకొల్పబడిన శ్రీ కనకదుర్గ అమ్మ వారిని విజయదశమి కి ముస్తాబు చేస్తున్నారు. ఈనెల 22 నుండి దుర్గా దేవి శరన్నవరాత్రులు ప్రారంభమవుతున్నట్లు ఆలయ అర్చకులు పి శివకుమార్ శర్మ తెలిపారు. ఈ ఏడాది అక్టోబరు 2న దసరా పండుగ సందర్భంగా శరన్నవరాత్రులలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.



# మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

## సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి

## సుప్రీం ధర్మాసనం సూచన

**న్యూఢిల్లీ,సెప్టెంబరు13 నీలగిరి వార్త ప్రతినిధి**

పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ దెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు-చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

# రీయంబర్స్మెంట్ కోసం ఎన్నాళ్లీ నిరీక్షణ

## బకాయిలు చెల్లించకపోతే లక్షల మంది విద్యార్థులతో ప్రజా భవన్ ముట్టడిస్తాం.

## నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు పదివేల కోట్ల బోధనా రుసుముల బకాయిలు ఉన్నాయని,గత 4 సంవత్సరాలుగా నిర్ణీత సమయానికి స్కాలర్షిప్పు,ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.డిగ్రీ,ఇంజనీరింగ్,ఫార్మసీ,బీఈడీ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు పై చదువుల,ఉద్యోగాల నిమిత్తం సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళ్తే ఫీజు బకాయిలు రానందున,విద్యార్థులే చెల్లించి తమ సర్టిఫికెట్లను తీసుకెళ్లాలనే షరతులు విధిస్తున్నారని తెలిపారు.

ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడం వల్ల కళాశాలలు నడపలేక పోతున్నామని,అధ్యాపకులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నామని కాలేజీ యాజమాన్యాలు వాపోతున్నాయని అన్నారు.ఈ నెల 15 నుండి వృత్తి విద్యాసంస్థలు,16 నుండి డిగ్రీ,పీజీ కళాశాలలు నిరవధికంగా బంధు చేస్తామని ప్రకటించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు.బకాయిల్ని ఒకేసారి కాకున్నా దశలవారీగా ఐనా విడుదల చేసి కళాశాలలకు భారాన్ని తగ్గించి,విద్యార్థుల భవిష్యత్ ఆగమ్య గోచరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు.లేని పక్షంలో రాష్ట్రంలోని లక్షల మంది విద్యార్థులతో ప్రజాభవన్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్, రవికృష్ణ, మోహన్, రాజేందర్,శ్రీధర్, వినయ్,ప్రకాష్, సురేందర్,ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి మహిళపై కందిరీగల దాడి

**దుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని కోసంగి గ్రామ శివారులో మేకలు మేతకు తీసుకెళ్లిన మహిళపై కందిరీగలు శనివారం దాడి చేశాయి. ఈ ఘటనలో గ్రామానికి చెందిన మట్టం.ఇచ్చామ్మ అనే మహిళ తలపై గాయాలపాలయ్యారు. మేకలు మేత కోసం వెళ్తుండగా అకస్మాత్తుగా కందిరీగలు విరుచుకుపడి దాడి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హుటాహుటిన ఆమెను వైద్య చికిత్సల కై దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుటుంబ సభ్యులు తీసుకురాగా ఇక్కడ వైద్యులు చికిత్సలు నిర్వహించి త్వరలోనే కోలుకుంటుందని భయాందోళన చెందాల్సిన అవసరం లేదని కుటుంబ సభ్యులకు వైద్యులు తెలిపారు.



# గ్రీవెన్స్ డే లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం గ్రీవెన్స్ డే నిర్వహించారు వివిధ సమస్యలపై మండలాల ప్రజలు ఎమ్మెల్యే కి వినతి పత్రాలు అందించారు ప్రజల నుండి వచ్చిన పలు అర్జీలను స్వీకరించారు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి త్వర తగతన కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 10 వినతి పత్రాలు వచ్చాయి - హెల్త్ పింఛన్లు ఇప్పించాలని, రెవిన్యూ సమస్యలు, పెనకనమెట్ట గ్రామస్తులు రాజమహేంద్రవరం నుండి వయా పెనకనమెట్ట మీదుగా చిన్నాయగూడెం బస్ సర్వీస్ లు కోరుతూ వినతిపత్రాలను అందించారు.. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఇంటర్, డిగ్రీ చదివే వయసు లో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తు నిర్ణయి స్తాయని, మైబైల్ కు, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని కరిబండి విద్యాసంస్థల డైరెక్టర్ కరిబండి త్రినాధ స్వామి, ప్రిన్సిపాల్ మురళి విద్యార్థులకు సూచించారు. తాళ్లపూడి లోని కరిబండి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ని డిగ్రీ, ఎస్ జి ఆర్ అండ్ ఎస్ ఎస్ కే జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటర్, డిగ్రీ మెదటి సంవత్సరం విద్యార్థుల కు సీనియర్స్ విద్యార్థులు కొలహాలంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాన్స్, సాంస్కృతిక కార్యక్రమలు కార్యక్రమలు లో ఉత్సహాంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ కరిబండి గనిరాజు, సెక్రటరీ రామకృష్ణ సర్వారాయుడు, ప్రిన్సిపాల్ పి మురళి, వైస్ ప్రిన్సిపాల్ డి.మాధవరావు, అధ్యాపకులు పాపారావు, ఎం. సత్యనారాయణ, రవీంద్రబాబు, గీత, అరుణ సాయి, శ్రావంతి, రాధ లక్ష్మి, పద్మ కుమారి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎల్లారెడ్డిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## - కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్సై సుబ్రహ్మణ్య చారి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఎల్లారెడ్డి రెండవ ఎస్సై సుబ్రహ్మణ్య చారి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టి ముగ్గురిని పట్టుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆ ముగ్గురిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సుబ్రహ్మణ్య చారి మాట్లాడుతూ ప్రాణాలతో ఆడుకునే డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి నిబంధనల ఉల్లంఘనను అస్సలు ఉపేక్షించం. ఎవరైనా నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది రమేష్, సంతోష్, అర్చన, స్వామి గౌడ్ పాల్గొన్నారు.




# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ

## కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎంపీపీ మాజీ ఫ్యాక్స్ చైర్మన్ అబ్బాసాని శంకర్ గౌడ్ మరిమడ్ల తాజా మాజీ సర్పంచ్ మాట్ల అశోక్

## కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## కొనరావుపేట మండల సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్బాసాని శంకర్ గౌడ్ మర్రిమడ్ల తాజా మాజీ సర్పంచ్ మాట్ల అశోక్ కొలనూరు ఫ్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు మాజీ వార్డు సభ్యులు శంకరవ్వ బొడ్డు కిషన్ సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగిందని తెలిపారు బీసీ బిడ్డ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనిచేస్తామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు

# రాజన్న సన్నిధిలో తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించు కున్నారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆలయ అర్చకులు ఆమెకు ఆశీర్వచనం అందించారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు కాల్వ సుజాతకి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు వారి వెంట పర్యవేక్షకులు నూగూరి నరేందర్ ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.






# భారీ వానలతో రోడ్లన్నీ జలమయం

## డ్రైనేజీల్లో నీరు తరచూ రోడ్లపైకి రావడంతో నిలిచిపోతున్న వాహనాలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు, వీధులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీల్లో నీరు రోడ్లపైనే ప్రవహిస్తుండడంతో బి ఎన్. రోడ్ లో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా తరచూ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అవుతోంది. చెత్తాచెదారాలతో డ్రైనేజీలన్నీ పూడికలు నిండిపోవడంతో రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. అడపాదడపా మీడియాకు ఫోజులు ప్రకటనలు ఇచ్చే పాలకులు, అధికారులు ప్రకృతి విపత్కర పరిస్థితులలో మాయమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి పంచాయితీ, రెవెన్యూ అధికారులు రోడ్లపై నీరు నిలిచిపోకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రజాసంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.





# మిరాయ్ విజయంతో మనోజ్ ఆనందం

## తల్లి ఆశీర్వాదం తీసుకుని సెటబ్రేషన్స్

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మిరాయ్' సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను కుటుంబం, స్నేహితులతో కలిసి మనోజ్ పండగ చేసుకున్నారు. తన తల్లి పాదాలకు నమస్కారం చేసి ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని.. అందరికంటే గర్వంగా ఫీలయ్యారని మనోజ్ వీడియో షేర్ చేశారు. తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు చెప్పారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వప్రసాద్ దీన్ని నిర్మించారు. '

# మిరాయ్ తొలిరోజు 27 కోట్లు వసూలు

## చిత్ర విజయంతో...హీరో తేజ సజ్జా ఆనందం



యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 27.20 కోట్లు- వసూలుచేసినట్లు- తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ. 7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు- నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్‌ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్‌ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు.'హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.



# రెండో బేబీ కోసం ప్లాన్ చేస్తున్నాం

## రామ్‌చరణ్- ఉపాసన దంపతులు వెల్లడి

టాలీవుడ్‌లో రామ్‌చరణ్-ఉపాసన దంపతులు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటారు. మొదట్లో ఉపాసన పై విమర్శలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ ఏడాది వీరిద్దరూ మెగా అభిమానులకు శుభవార్త అందించారు. పెళ్ళైన 11 ఏళ్ల తర్వాత ఉపాసన తల్లిగా మారారు. వీరికి పాప పుట్టగా, ఆ చిన్నారికి క్లీంకారా అని పేరు పెట్టారు. పాప పుట్టిన తర్వాత మెగా కుటుంబంలో ఆనందం అంబరాన్ని తాకింది. అయితే ఇప్పటి వరకు ఆ చిన్నారిని ప్రపంచానికి చూపించలేదు. అందుకే అభిమానులు కూడా ఆమెను చూడడానికి ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉపాసన మాట్లాడుతూ.. రెండో సంతానం పై స్పందించారు.. మొదటి బిడ్డ విషయంలో ఆలస్యం చేశాం. నేను పదేళ్ల తర్వాత తల్లిని అయ్యాను. ఆ సమయంలో విమర్శలు, ఒత్తిడి ఎదురైనా పట్టించుకోలేదు. కానీ రెండో బిడ్డ విషయంలో అలాంటి తప్పు చేయదలచుకోవడం లేదు. సెకండ్ చైల్డ్ కోసం నేను సిద్ధంగా ఉన్నాను అని చెప్పింది. అంతే కాదు రామ్‌చరణ్-ఉపాసన దంపతులు కుటుంబ విషయాలతో పాటు- వ్యాపార రంగంలో కూడా ముందుకు సాగుతున్నారు. నిర్మాతగా ఇప్పటికే విజయాలు అందుకున్న రామ్‌చరణ్, ఇప్పుడు థియేటర్ బిజినెస్లోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ మల్టీప్లెక్స్‌ను నిర్మించే ప్రాజెక్ట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి.

# మహావతార్‌లో డీలిటెడ్ సీన్స్ విడుదల

చిన్న యానిమేటెడ్ సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది 'మహావతార్ నరసింహ'. ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి 50 రోజులైన సందర్భంగా నిర్మాణ సంస్థ డిలీటెడ్ సీన్ వీడియోను పంచుకుంది. 50 రోజులైనా ఇంకా 200కు పైగా థియేటర్‌లలో ఈ సినిమా ఆడుతోందని తెలిపింది. ఇప్పటి వరకూ 'మహావతార్ నరసింహ' రూ.300కోట్లు- వసూళ్లు చేసిన విషయం తెలిసిందే.




# హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు



జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు.